

నేటి దినపత్రిక

# సూర్య

మంగళవారం
20 ఫిబ్రవరి 2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల




# జగన్‌రెడ్డి... నీఫ్యాన్‌కు వారంటీ ముగిసింది

సిద్ధం సభల్లో జగన్ చెప్పే మాటలన్నీ అశుద్ధాలే

ఇవి జగన్‌కు చివరి ఎన్నికలు

ఓటమి భయంతోనే జగన్ ఇన్‌చార్జ్‌లను మార్చుకుంటున్నాడు

సంక్షేమం పేరిట దోపిడి జరుగుతుంది

స్కీమ్ వెనుక స్కామ్ జగన్ విధానం

సామాజిక ద్రోహానికి పాల్పడుతున్నాడు

జగన్ సిద్ధం సభలో అసత్యాలపై ఆగ్రహించిన ఉమ్మడి ప్రకాశం నేతలు ఎమ్మెల్యేలు, టిడిపి ఇన్‌చార్జ్‌లు దామచర్ల, గొట్టిపాటి, ఏలూరి, డోలా, ఉగ్ర, ముత్తుముల, కందుల,ఇంటూరి,ఎరీక్షన్‌బాబు, ఎంపికొండయ్య, విజయ్‌కుమార్, అనగాని, ఆనందబాబు, వేగేశన

(సూర్యప్రతినిధి, ఒంగోలు)

ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది..వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారు..,సిద్ధం సభల్లో జగన్ చెప్పే మాటలన్నీ శుద్ధ అబద్ధాలు..ఎవరిది అభివృద్ధి పాలనో.. ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసు బూటకపు ప్రసంగాలు కాదు వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌తో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఒంగోలు ఇన్‌చార్జ్ దామచర్ల జనార్థన్, కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కనిగిరి ఇన్‌చార్జ్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరు ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి, మార్కాపురం ఇన్‌చార్జ్ నారాయణరెడ్డి, యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ ఎరీక్షన్‌బాబు,కందుకూరు ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య, ఎస్ఎన్‌పాడు ఇన్‌చార్జ్ బిఎన్ విజయ్‌కుమార్ వైకాపా నాయకులకు చర్చకు రావాలని ఛాలెంజ్ విసురుతున్నారు. సిద్దం సభలో సిఎం జగన్ చేస్తన్న అసత్యప్రచారాలపై వారు మాట్లాడుతూ ఎవరి పాలన స్వర్ణయుగమో ఎవరి పాలన రాతి యుగమోతేల్చేద్దాం, రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేందుకు వైసీపీ నాయకులు సిద్ధమా అని ప్రశ్నించారు జగన్ సిద్ధం అని సభలు పెట్టి...అశుద్ధం మాటలు చెపుతున్నాడని,2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్ అని చెప్పారు. ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్ మడతపెట్టాడు. మిగిలిన వాళ్లను 50 రోజుల్లో ఇక జనం మడత పెడతారని ఎద్దేవా చేశారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి చెప్పడమా?రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదు,ఏ ఊరుకెళ్లినా వైసీపీ పాలనలోని 5 ఏళ్ల విధ్వంసం కనిపిస్తోందని ధ్వజమెత్తారు. వందల కోట్లు ఖర్చు చేస్తూ అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారు,జగన్ నోటి నుంచి వచ్చేవి అన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలేనని తెలిపారు అధికారంలోకి వచ్చిన నాటి నుండి సహజ వనరుల దోపిడీ చేస్తూ ప్రతీ స్కీం వెనుక స్కామ్ ఉంటుందని అన్నారు. భారత దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి గా మారిన జగన్ కు పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదని అన్ని వర్గాలను మోసం చేసి జగన్ సామాజిక ద్రోహం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సామాజిక మిగతా 3లో..

# రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన వ్యక్తి ఎన్టీఆర్



అన్ని వర్గాల ప్రజల కలలను సహకారం చేసిన మహోన్నత వ్యక్తి

తెలుగుదేశం పార్టీలో అన్ని వర్గాలకు రాజకీయ పదవులు

తెలుగు ప్రజల ఆరాధ్య దైవంగా ప్రత్యేక స్థానం

గంగవరంలో ఎన్టీఆర్ విగ్రహం, పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి, కొండేపి ఎమ్మెల్యే డోలా

ఇంకొల్లు, మేజర్‌న్యూస్:

రాజకీయాల్లో సంచలనం సృష్టించిన వ్యక్తిగా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచారని ఆయన స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో అరాచక వైసిపి ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కొండేపి శాసనసభ్యులు డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామిలు అన్నారు. సోమవారం ఇంకొల్లు మండలం గంగవరం గ్రామంలో తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ,తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. మిగతా 3లో..

# యువత ఆలోచించాలి

చంద్రబాబుతోనే ఉజ్వల భవిష్యత్తు

నిరుద్యోగ యువతను మోసం చేసిన జగన్ ప్రభుత్వం

సైకిల్ గుర్తుకు ఓటేద్దాం, రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసుకుందాం

రైజ్‌లో 'యువత మేలుకో'లో దామచర్ల జనార్ధన్ పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ :

యువత ఆలోచించాలి, చంద్రబాబుతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం, వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేసి గెలిపించాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ యువతను కోరారు. నగర పరిధిలోని రైజ్ కళాశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన 'యువత మేలుకో'లో దామచర్ల పాల్గొన్నారు. విద్యార్థులతో ముఖా ముఖిగా మాట్లాడారు. వారి మిగతా 3లో..





## రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలి

35వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపులో జిల్లా కలెక్టర్




మిగతా 7 లో..



జనసేనకు అండగా ఉంటాం

12 లో

## అమ్మవారికి సారె సమర్పించిన పద్మశాలియా మహిళలు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణం ఓల్డ్ టౌన్ లో పద్మశాలి వారి వీదిలో వేంచేసి ఉన్న శ్రీ బద్రావతి సమేత భవనారుషి స్వామి వారి దేవస్థానం లో అత్యంత వైభవేతముగా కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నియోజకవర్గం నలుమూలల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సారె సమర్పించి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు మహోత్సవ కార్యక్రమంలో మహిళలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేకమైన చర్యలు చేపట్టి పూజా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము లో పద్మశాలి మహిళ లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను తక్షణం పరిష్కరించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరిత గతిన పరిష్కరించాలని రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి బి.ఎస్. హేలా షారోన్ అధికారులను ఆదేశించారు. సోమవారం రెవిన్యూ డివిజల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన స్పందనకు 7అర్జీలు అందాయన్నారు. ఈ సందర్భంగా ఆర్డిఓ హేలా షారోన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే గొప్ప వేదిక స్పందన అన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు వెంటనే పంపించటం జరుగుతుందని అన్నారు. అధికారులు చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఉదయం 10:00గంటల నుండి మధ్యాహ్నం 01:00గంటల వరకు ఈ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం డివిజన్ పరిధిలోని వివిధ విభాగాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించి, ప్రజల నుండి ఫిర్యాదులు అందకుండా, వారి సమస్యలను పరిష్కరిస్తూ, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మిచౌంగ్ తుఫాన్ నష్టపరిహారాన్ని రైతులకు వెంటనే అందించాలి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: డిసెంబర్ మొదటి వారంలో సంభవిం చిన మీచౌంగ్ తుఫాన్ కారణంగా జిల్లా లోని రైతాంగం, మరి ముఖ్యంగా పొలాలను కౌలుకు తీసుకున్న ఎస్సీ, ఎస్టీ,ఓబీసీ, మైనారిటీ కౌలు రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని,వారికి ప్రభుత్వం విడుదల చేస్తానన్న పంట నష్టపరిహారాన్ని ఇప్పటివరకు విడుదల చేయకపోవడం చాలా దారుణమని,వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి డిమాండ్ చేశారు. సోమవారం వేమూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక ప్రక్క సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో,పంట నష్టపరిహారం విషయంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా దారుణమని,పంట నష్టపరిహారం విడుదల విషయంలో రేపు,మాపు అంటూ కాలయాపన చేయటం చాలా దుర్మార్గమని ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ తరుపున తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందో ఆ పంట నష్టపరిహారాన్ని రైతులకు,కౌలు రైతులకు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని గోపి డిమాండ్ చేశారు.లేని పక్షంలో జిల్లా రైతాంగం తరపున తాము పోరాటం చేస్తామ ని హెచ్చరించారు.

# స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వస్తున్న అర్జీలు పెండింగ్ లో ఉండరాదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు మా సమస్యలు పరిష్కరించాలని అర్జీల ద్వారా కలెక్టర్ ను కోరారు. తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపగా, మిగిలిన వాటిని పరిశీలన, విచారించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. నమోదైన అర్జీలు పెండింగ్ లో ఉండరాదని హెచ్చరించారు. బాపట్ల ఆర్డిఓ పరిధిలో 6 అర్జీలు, పంచాయితీ శాఖలో మూడు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. మిగిలిన శాఖలో అర్జీలు పెండింగ్ లో లేకుండా చూసుకోవాలని అధికారులకు మార్గం చేశారు. ఎన్నికల విధుల నిర్వహణలో జిల్లా నోడల్ అధికారుల బాధ్యత చాలా కీలకమన్నారు. ఎవరికి కేటాయించిన బాధ్యతలు వారు సమర్ధంగా నిర్వర్తించాలన్నారు. మార్చి మూడో తేదీన పల్స్ పోలియో కార్యక్రమం ఉన్నందున ప్రజలకు విస్తృతస్థాయిలో అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.అమృత్ సరోవర్, మినీ అమృత్ సరోవర్ పనులు వేగంగా చేపట్టాలన్నారు. జిల్లా అధికారులు మండలాలలో పర్యటించే సమయంలో అమృత్ సరోవర్ పనులు విధిగా పరిశీలించాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న నిరుపేదలకు కనీస భత్యం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి మాస ఉత్సవాల హెల్మెట్ ర్యాలీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపడం ప్రాణానికి రక్షణ ఉంటుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమం కలెక్టరేట్ ఆవరణలో సోమవారం జరిగింది. హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ ఏర్పాటుచేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ప్రమాదాల నివారణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలంటూ ప్లకార్డులు చేత బూని ముందుకు సాగారు. మాసోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వకృత్వ, క్విజ్ పోటీలలో ఆరుగురికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. రహదారి భద్రతపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. రహదారిపై ప్రజలు ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రజల ప్రాణాలను రక్షించవచ్చన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రజలు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలు నియంత్రించవచ్చన్నారు. ప్రమాదాలు అరికట్టడంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్ సురేష్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం వి కృష్ణారెడ్డి, మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ లు డిబివి రంగారావు, ఎన్.ప్రసన్నకుమారి, ఎ ఎం వి ఐ లు అంకమరావు, బి.కిషోర్, కమిటీ సభ్యులు శ్రీమన్నారాయణ, సాల్మన్, డ్రైవర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## యానాదులను రాజకీయంగా గుర్తించిన పార్టీకే మా మద్దతు: తిరువీధుల



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర ప్రసాద్ మాట్లాడుతూ మైదాన ప్రాంతంలో ఉన్న ఎస్టీలలో యానాది కులం వారు షుమారు 10 నుండి 12 లక్షల జనాభా కలిగి ఉన్నారు. వీరు తూర్పుగోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాలలో ఎక్కువగా వీరు నివసిస్తున్నారు. స్వాతంత్రం వచ్చిన 75 సంవత్సరాలు అయినప్పటికీ ఉండటానికి స్థలము, ఇల్లు లేక ఇప్పటివరకు ఇప్పటికి కూడా కాలువ గట్టుల వెంబడి గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. చేపలు పట్టడం, చిత్తు కాగితాలు ఏరటం, పాచి పని చేసుకోవటం వంటి పనులు చేసుకుంటూ ఇప్పటికి దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. ఇప్పటివరకు ఒక్క ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎస్టీ కార్పొరేషన్ మరియు ఇతర డైరెక్టర్లు ఇప్పటివరకు వీళ్ళ కోసం ఏమి చేయలేదు. జగన్ పాదయాత్రలో బాపట్లకు వచ్చినపుడు, నేను ఆయనతో కలిసి మాట్లాడినప్పుడు యానాది కార్పొరేషన్ కు ఎమ్మెల్సీ గా మాకు ఇస్తానని చెప్పి, ఈ రోజుకి మాట మీద నిలబడలేదు. కావున, రాబోవు రోజుల్లో యానాది ప్రజల చిరకాల కోరిక యానాది కార్పొరేషన్ ఇచ్చే పార్టీకి మాత్రమే మేము మద్దతు తెలుపుతామని ఈ సందర్భంగా తిరువీధుల శంకర ప్రసాద్ డిమాండ్ చేశారు.

## 28వ ప్రతిష్ట వార్షికోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల కొత్త బస్ స్టేషన్ దగ్గర గల శ్రీ షిరిడి సాయిబాబా వారి దేవాలయంలో సోమవారం ఉదయం కర్పూర హారతి,ప్రత్యేక అభిషేకము, మధ్యాహ్న హారతి, నారాయణ సేవ( అన్న సంతర్పణ ), సాయంత్రం నగరోత్సవం అంగరంగ వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి చేతుల మీదుగా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ షిరిడి సాయిబాబా సమితి కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీ లో చేరిన నాయకులు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె రూరల్ మండలం పిరట్లాంక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మండలి రామ్ మోహన్ రావు, మండలి తారక బ్రహ్మనేశ్వరరావు, దండా వెంకటేశ్వరరావు, మోపిదేవి బసవరావు, కైతేపల్లి పంచాయతీ ఇస్లాంపూర్ గ్రామం నుంచి ముస్లిం నాయకులు సయ్యద్ జిలాని, రహంతుల్లా ఖాన్, సయ్యద్ కరీముల్లా (బాబు), షేక్ కరీముల్లా, సయ్యద్ సుభాని(కాల), సయ్యద్ సర్దార్ గౌస్, షేక్ చాన్ భాష, షేక్ బాజీ, షేక్ సర్దార్, సత్తార్ షేక్ 40 కుటుంబాలకు చెందిన వైస్సార్సీపీ నాయకులు స్థానిక శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. వీరికి అనగాని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చేయడానికి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు జగన్ రెడ్డి మడత పెట్టడానికి సిద్ధం గా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్, మాజీ సర్పంచ్ వడ్డి లక్ష్మోజి, రేపల్లె రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, ఆధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ఉపాధ్యక్షులు కమతం శివ తదితరులు పాల్గొన్నారు.

# 350 మంది బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడ్డారు



బాపట్ల, మేజర్‌న్యూస్: బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 18న ఆదివారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ఉక్కు పాదం మోపి మొత్తం 387 మందిపై కేసులు నమోదు చేసినారు.జిల్లా పోలీసు అధికారులు ప్రతిరోజు నిర్మానుషమైన ప్రదేశాలలో, కల్వర్టులు, నిరుపయోగంగా ఉన్న ప్రదేశాల వద్ద గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాలలో ఎవరైనా మద్యం సేవిస్తుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కొంతమంది చెడు నడత కలిగిన వారు జిల్లాలోని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ, తీవ్ర నేరాలకు పాల్పడుతున్నారన్నారు. మహిళలకు, పాదచారులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారన్నారు. అనేక నేరాలకు మూల కారణం బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడమేనని, మద్యం మత్తులో చిన్నచిన్న విషయాలకు కూడా గొడవలు పడి తీవ్ర నేరాలకు దారి తీస్తున్నాయన్నారు. కనుక బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకుంటే నేరాలు తగ్గుతాయన్నారు. అందులో భాగంగా ఫిబ్రవరి 18న రాత్రి జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ఉక్కు పాదం మోపి 387 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. గడిచిన నెల నుండి ఇప్పటి వరకు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన 12799 మంది పై కేసులు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో నేరాలు కట్టడికి పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలు కూడా తమ వంతు సహాయ. సహకారాలను అందిస్తే నేరాలను నియంత్రించ వచ్చునన్నారు. జిల్లాలో ఎవరైనా బహిరంగంగా మద్యం సేవిస్తూ ఉన్నట్లయితే అట్టి సమాచారాన్ని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి, (లేదా) ఎస్పీ బాపట్ల హెల్ప్ లైన్ నెంబర్ 8333813228 కు (లేదా) టోల్ ఫ్రీ నంబర్ 112,100 లకు కాల్ చేసి సమాచారం అందించాల న్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.నేర నియంత్రణలో పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని ఎస్పీ సూచించారు.

# రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన వ్యక్తి ఎన్టీఆర్



(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో మార్పు తీసుకొచ్చిన మహోన్నత తెలుగు శిఖరం ఎన్టీఆర్ అని కొనియాడారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చిన నాయకుడిగా అరుదైన గౌరవం పొందారన్నారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రాక ముందు అధికారం కొంతమంది కే పరిమితమైన రోజుల్లో ఎన్టీఆర్ రాజకీయ రంగ ప్రవేశం చేసి రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చారన్నారు. పరిపాలన పరమైన ఎన్నో రకాల సంస్కరణలు తీసుకొచ్చి కీర్తి ప్రతిష్టలు గడించారన్నారు. రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న అనేక సమస్యలను ఆయన కలం పోటుతో సాధించారన్నారు. సంఘంలో మహిళలను సమానంగా చూడాలని పరితపించారని మహిళలకు అనేక రకాల సంస్కరణలు అమల్లోకి తెచ్చారన్నారు. ఎన్టీఆర్ అనునిత్యం పేదల కోసం పరితపించారని కూడు గూడు గుడ్డ అనే నినాదంతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం అందించి పేదలకు రెండు పూటలా కడుపునిండా భోజనం చేసేలా నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు రాజకీయ పదవులు కల్పించి సంఘంలో ప్రత్యేక గౌరవాన్ని కల్పించారన్నారు.

**సీఎం జగన్ సిద్ధం అని సభలు పెట్టి... అశుద్ధం మాటలు**

వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారన్నారు. ఎవరిది అభివృద్ధి పాలనో.. ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసునన్నారు. బూటకపు ప్రసంగాలు కాదు... దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలన్నారు. ఎవరి పాలన స్వర్ణ యుగమో...ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దాం అన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేదుకు వైసీపీ నాయకులకు దమ్ముందా? జగన్ సిద్ధం అని సభలు పెట్టి...అశుద్ధం మాటలు చెపుతున్నాడన్నారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్ అన్నారు.ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్ మడతపెట్టాడన్నారు.మిగిలిన వాళ్లను 50 రోజుల్లో ఇక జనం మడత పెడతారని విమర్శించారు.రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి చెప్పడమా? రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదు...ఏ ఊరుకెళ్లినా వైసీపీ పాలనలోని 5 ఏళ్ల విధ్వంసం కనిపిస్తోందన్నారు.వందల కోట్లు ఖర్చు చేస్తూ....అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారని మండి పడ్డారు.జగన్ నోటి నుంచి వచ్చేవి అన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు.రూ.10 ఇచ్చి రూ.100 దోచేయడం జగన్ సంక్షేమమా అన్నారు. సహజ వనరుల దోపిడీతో, స్కాం కోసమే స్కీం పెట్టాడన్నారు.దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి గా మారిన జగన్ కు పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిది అని ప్రశ్నించారు.అన్ని వర్గాలను మోసంచేసి జగన్ సామాజిక ద్రోహం చేస్తున్నారు. సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హతే జగన్ రెడ్డికి లేదన్నారు. రాయలసీమలోని 52నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్.టి.సి, స్కూల్ బస్సుల్ని లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారని ఇది సరికాదన్నారు.సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే జగన్ రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ఫ్రస్టేషన్‌తో దాడులు ఎందుకు చేశారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్ కు 5కోట్ల ప్రజలకు మధ్య యుద్ధం అన్నారు. టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశారని, ఎస్.సి., ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించారన్నారు. చంద్రబాబు పేరు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగ భృతి, 1.50లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న బీమా, అమరావతి, 16 లక్షలకోట్ల పెట్టుబడులు, 10లక్షల ఉద్యోగాలు, పోలవరం గుర్తుకు వస్తాయన్నారు. జగన్ పేరు చెబితే బాబాయిపై గొడ్డలి వేటు, కోడికత్తి శీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోకో,ల్యాండ్,శాండ్, వైన్,మైన్ మాఫియా గుర్తుకొస్తాయన్నారు.జగన్ పేరు చెపితే అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తుకువస్తాయన్నారు.ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి, రైతులసబ్సిడీల నిలిపివేసిన జగన్‌కు అసలు రాయలసీమలో సభ పెట్టే అర్హతే లేదన్నారు.

**ఓటమి భయంతోనే దాడులు..**

వైసీపీ నేతల్లో ఓటమి భయంతో అసహనం పెరిగిపోతుందన్నారు. అనంతపురం సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్టుపై దాడి ని ఎమ్మెల్యేలు ఖండించారు. ఆ అసహ నంతోనే జర్నలిస్టులపై వైసీపీ దాడులకు పాల్పడుతుందన్నారు. జర్నలిస్టులు ఫొటోలు తీస్తే వైసీపీ నేతలకు ఉలుకెందు కని ప్రశ్నించారు. భారత రాజ్యాంగమంటే వైసీపీకి లెక్కలేకుండా పోయిందన్నారు. పత్రికలన్నీ సాక్షి మాదిరిగా అబద్ధాలు రాసుకోవాలా అని ప్రశ్నించారు. జర్నలిస్టులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నా, దాడులకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


**NAME CHANGE**

I, MADHAVI NANGU is legally wedded spouse of No.2614062P, Rank: L/HAV; Name SRINIVASA REDDY NANGU presently residing at H.No.2-144E, Village: Kothanandayapalem, Post & Tehsil: KARLAPALEM; Dist: GUNTUR, State: Andhra Pradesh, PIN 522111. I have changed my name from TUMMA MADHAVI (as per my husband's service records) to MADHAVI NANGU due to all the supportive civil documents (i.e. Aadhar Card bearing No.3831 5308 0532). My date of birth is 24th August 1988.

**NAME CHANGE**

I, NANGU VENKATRAMIREDDY is natural father of No.2614062P, Rank: L/HAV; Name: SRINIVASA REDDY NANGU presently residing at Village: Kothanandayapalem, Post: Karlapalem Tehsil: Karlapalem, Dist: Guntur, State: Andhra Pradesh. I have changed my name and date of birth from VENKATA RAMI REDDY (as per service records of my son) to NANGU VENKATRAMIREDDY and date of birth from 01.07.1960 (as per service records of my son) to 01.01.1961 due to Variation in the Army and Civil Documents.

**NAME CHANGE**

I, NANGU VIJAYALAKSHMI is natural mother of No.2614062P, Rank: L/HAV; Name: SRINIVASA REDDY NANGU presently residing at Village: Kothanandayapalem, Post: Karlapalem Tehsil: Karlapalem, Dist: Guntur, State: Andhra Pradesh. I have changed my name and date of birth from N VIJAY LAXMI (as per service records of my son) to NANGU VIJAYALAKSHMI and date of birth from 01.01.1963 (as per service records of my son) to 01.01.1968 due to Variation in the Army and Civil Documents.


## జగన్‌రెడ్డి...నీఫ్యాన్‌కు వారంటీ ముగిసింది

(మొదటి పేజీ తరువాయి)

న్యాయం అనే పదం పలికే అర్హతే జగన్ రెడ్డికి లేదని,రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్.టి.సి, స్కూల్ బస్సుల్ని లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే జగన్ రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ఫ్రస్టేషన్ తో దాడులు ఎందుకు చేశారు అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్ కు 5 కోట్ల ప్రజలకు మధ్య యుద్ధమని అన్నారు,టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశారని ఎస్.సి., ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించి తీరని ద్రోహం చేశారన్నారు.చంద్రబాబు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగ భృతి, 1.50 లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న బీమా, అమరావతి, 16 లక్షల కోట్ల పెట్టుబడులు, 10 లక్షల ఉద్యోగాలు, పోలవరం గుర్తుకు వస్తాయన్నారు. జగన్ రెడ్డి పేరు చెబితే బాబాయిపై గొడ్డలి వేటు, కోడికత్తి శీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా, అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తుకువస్తాయని, ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి, రైతుల సబ్సిడీల నిలిపివేసిన జగన్ కు అసలు రాయలసీమలో సభ పెట్టే అర్హతే లేదని ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని టిడిపి ఇన్‌చార్జ్‌లు పేర్కొన్నారు.

## యువత ఆలోచించాలి



(మొదటి పేజీ తరువాయి)

సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రం సర్వ నాశనం అయ్యిందన్నారు. అన్నీ వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తు యువతలో ఉందన్నారు. అలాంటి యువతను జగన్ నమ్మించి మోసం చేశారని విమర్శించారు. ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ అంటూ మాయ మాటలు చెప్పి యువతను నడిరోడ్డు పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు మళ్లీ మంచి రోజులు రావాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమన్నారు. నిరుద్యోగ యువతకు భారీ సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పిస్తారని, ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతిగా రూ 3 వేలు ప్రతీ నెల ఇస్తుందని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో యువత ఆలోచన చేసి సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దామచర్ల అనీషా, పొడపాటి తేజస్విని, కామేపల్లి శ్రీనివాసరావు, ముత్తన్న శ్రీనివాసరావు, టి రవితేజ, గోపు వీరాంజనేయులు, ఆర్ల వెంకటరత్నం నార్ల నరసమ్మ, బీరం అరుణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి వారి ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్ట



కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు గ్రామంలో శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్ట ఘనంగా సోమవారం ప్రతిష్టించబడింది. గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి గుడిని దిగ్విజయంగా మండలంలోని గనాచార్యులందరూ కలిసి నిర్మించటం జరిగింది. అనంతరం సోమవారం ధ్వజ స్తంభాన్ని నిల్చోబెట్టి యంత్ర ప్రతిష్ట చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఈశ్వరాపేట అధిపతి అయిన మునిస్వామి వచ్చారు. మూడు రోజులు పాటు ఈ ఒక్క కార్యక్రమాలు గణాచారుల ఆధీనంలో యోగశాల హెూమాల నడుమ మంత్ర యంత్ర తంత్రాలతో కన్నుల విందుగా కార్యక్రమాలు జరిగినవి. భక్తులందరూ విరి విడిగా పాల్గొని స్వామివారికి ఒక్క పొద్దులతో నైవేద్యాలు సమర్పించుకొని భక్తిశ్రద్ధలతో స్మరించు కుంటూ ధ్వజ స్తంభారాధనకు తమ వంతుగా నవధా న్యాలు హెూమాల్లో ద్రవ్యాలు సమర్పించుకొని జేజినాయన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దీవెనలు ఆశీస్సులు పొందారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం జరుగుతున్నందున వైఎస్‌ఆర్సిపి దర్శి ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో ఆనందంగా ఉందని ఈ ఊర్లో కాలజ్ఞానం రాసిన మన మానవాళి తల రాతలను ముందే ఊహించి రాతపూర్వకంగా చెప్పిన మహనీయుడు శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని అలాంటి స్వామి ప్రతి ఊరిల ఒక గుడి ఉండాలని దాని నిర్మాణానికి కృషిచేసిన ప్రతి ఒక్కరిని అభినందించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. బ్రహ్మంగారి స్వామి తత్వాలను విని యువత ఏది మంచో ఏది చెడు తెలుసుకోనీ వారి జీవితాలను సరిదిద్దుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. భక్తులందరూ అందరూ శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి గుడి వద్ద సాయంత్రం ప్రదర్శించిన నాటకాన్ని వీక్షించి సంతోషించారు.

## 21న మాతృభాషా దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని నరసం ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ బుధవారం సాయంత్రం 5 గంటలకు స్థానిక హౌసింగ్ బోర్డులోని నరసం కార్యాలయ ఆవరణలో మాతృ భాషా దినోత్సవ వేడుకలు జరుపనున్నట్లు నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా ప్రముఖులైన మిడసల మల్లికార్జున రావు, కోవెలకుంట్ల బాలకోటయ్య, కృష్ణవేణి పరాంకుశంలకు సత్కారంతో పాటు కవి సమ్మేళనం వంటి కార్యక్రమాలు ఉంటాయని, పట్టణంలోని కవులు, కళాకారులు, సాహిత్య సంస్థల ప్రతినిధులు, సాహిత్యాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని, సభను విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.


**ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు**

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్ నెం.
1387/2023-24 నుండి 1401/2023-24 వరకు, తేది : 19-02-2024

| | | టెండర్ నోటీస్ నెం. 1387/2023-24 నుండి 1397/2023-24 వరకు | టెండర్ నోటీస్ నెం. 1398/2023-24 నుండి 1402/2023-24 వరకు |
|---|---|---|---|
| 1. | మొత్తం పనుల సంఖ్య | 11 | 5 |
| 2. | మొత్తం పనుల అంచనా విలువ | రూ. 247.55 లక్షలు | రూ. 85.95 లక్షలు |
| 3. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది. | 20-02-2024 సాయంత్రం 4 గం॥ నుండి | 20-02-2024 సాయంత్రం 4 గం॥ నుండి |
| 4. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది | 23-2-2024 సాయంత్రం 4.00 గం.ల వరకు | 27-2-2024 సాయంత్రం 4.00 గం॥ల వరకు |
| 5. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో ప్లేసులో ఆన్‌లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయము | 23-2-2024 సాయంత్రం 4.15 గం.ల వరకు | 13-2-2024 సాయంత్రం 4.15 గం॥ల వరకు |
| 6. | టెక్నికల్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము | 23-2-2024 సాయంత్రం 4.15 గం.ల వరకు | |
| 7. | ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము | 23-2-2024 సాయంత్రం 4.45 గం.ల వరకు | 27-2-2024 సాయంత్రం 4.30 గం॥లకు |

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా
www.apeprocurement.gov.in
వివరములకు : 98499 06599

సం// కమీషనర్
ఒంగోలు నగరపాలక సంస్థ

# పేదప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ముఖ్యమంత్రి





రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పేదప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించిందని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. పట్టణంలో ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో నూతనంగా రూ.1.11కోట్లతో నిర్మించిన పీహెచ్‌సీ భవన సముదాయాన్ని సోమవారం ఆయన ప్రారంభించి అనంతరం మోపిదేవి మాట్లాడుతూ ఆరోగ్యం బాగోక చికిత్సలు పొందలేని పేదలకు వైద్యానికై ఆరోగ్యశ్రీ పథకాన్ని నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టారని, ఆయన బాటలోనే ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహా న్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని అభివృద్ధి పేదలకు మరింత చేరువ చేశారన్నారు. రూ.1000లు దాటి చికిత్సలు చేయించుకునే అనేక వ్యాధులు ఆరోగ్యశ్రీ పథకం వర్తించేలా పథకాన్ని విస్తరింపజేశారన్నారు. ఏపీ తెలంగాణాలో కాకుండా పక్క రాష్ట్రాలలోని కార్పొరేట్ వైద్యశాలలో సైతం ఆరోగ్యశ్రీ వైద్యంపొందేలా చర్యలు తీసుకున్నారన్నారు. 104, 108 వాహనాలను అత్యాధునిక సదుపాయాలతో రూపుదిద్దారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతినిత్యం వైద్యసేవలు అందేలా ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని డాక్టర్లు ఇంటింటికి పర్యటించి ప్రజలకు కావాల్సిన వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అరకొరగా పనిచేసిన నేపథ్యంలో ప్రాథమిక చికిత్సకు సైతం పట్టణాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితులు ఉండేవన్నారు. నేడు ఆ విధానానికి స్వస్థి పలికి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా ఇరువురు వైద్యు లను వైద్యశాలలో నియమించారన్నారు.టిడిపి ప్రభు త్వం హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ వైద్యం రంగంపై సీఎం జగన్ నేతృత్వంలో వైసీపీ ప్రభు త్వం ప్రత్యేక దృష్టిసారిస్తోంది. ఈ క్రమంలో విలేజ్ క్లినిక్ నుండి బోధనాస్పత్రి వరకు అన్ని స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి అన్నారు. ప్రజారోగ్యంకు నిరంతరం శ్రమించే ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లిఖార్జున రావు రేపల్లె నియోజకవర్గం వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ రేపల్లె పట్టణ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి మున్సిపల్ చైర్మన్ కట్ట మంగ,మున్సిపల్ వైస్ ఛైర్మన్ లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్,తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, మెడికల్ ఆఫీసర్ సుధాకర్,వైద్య సిబ్బంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం



రేపల్లె, మేజర్‌న్యూస్: పేద ప్రజల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. సోమవారం తన స్వగృహంలోని కార్యాలయంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేశారు. నిజాంపట్నం మండలం దిండి గ్రామపంచాయతీ చెందిన నర్రా గోపికృష్ణ అనారోగ్యరీత్యా కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకున్న చికిత్స నిమిత్తం రూ 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే సంక్షేమ పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లిఖార్జున రావు రేపల్లె నియోజకవర్గం వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఈవూరి గణేష్ దిండి గ్రామ పంచాయితీ సర్పంచ్ యేమినేని రాంబాబు,వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాలయ ప్రతిష్ట కార్యక్రమం



వేమూరు, భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వేమూరు మండలం అబ్బనగుడవల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి ఆలయ ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సోమవారం ఉదయం గం 10 25 లకుఘనంగా నిర్వహిం చారు. పరమ పూజ శ్రీశ్రీశ్రీ శివ స్వామి వారి విశిష్టతగా విచ్చేసిన ప్రతిష్ట కార్యక్రమంలో నిర్వహిం చారు.వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య విగ్రహ ప్రతిష్ట,ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వరి కోటి అశోక్ బాబు దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకు న్నారు. ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలోభక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా అన్న సమారాదన కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రజ్ఞం హరిజనవాడ వైసీపీలో నుండి టీడీపీలోకి భారీ చేరికలు



నిజాం పట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రజ్ఞం పంచాయితీ హరిజనవాడలోనే వైసిపి పార్టీ నుండి వీడి 30కుటుంభాలవారు రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ పథకాల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని దుయబటారు. రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణం చేయాలన్న రోడ్లన్నీ అద్వాన స్థితిలో ఉన్నాయని రాష్ట్రం విడిపోయి పది సంవత్సరాలు అయినప్పటికీ మన రాష్ట్రానికి రాజధానిలేదని విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబేనని అందుచేత టిడిపిలో చేరటం జరిగిందన్నారు. పార్టీ లోచేరిన వారిలో ఎం రవిబాబు, డేవిడ్ రాజు, సువర్ణ రాజు, జయరాజు, రవిబాబు, రాఖి, అశోక్, చేరారు మోర్ల శ్రీను, ఉప్పాల వెంకట సుబ్బారావు, అట్ల నరసింహారావు, చేబ్రోలు శేఖర్ బ్రహ్మయ్య, కళ్యాణ్, పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం చిన్న బి జె డబ్ల్యు ఏ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో విలేఖరి పై దాడిని ఖండిస్తూ బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా కు వినతి పత్రం అందించారు బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ నాయకులు. ఫిబ్రవరి 18వ తారీకు ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రసంగిస్తున్న సిద్ధం సభలో అనంతపురం జిల్లా ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై వైసీపీ మూకలు జరిపిన అమానుషమైన భౌతిక దాడి చాలా అనాగరికమైన చర్య. బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ (బాపట్ల ప్రెస్ క్లబ్) తరపున ఈ దాడిని ఖండిస్తూ నిందితులను కఠినంగా శిక్షించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో జర్నలిస్టులు అందరూ ముక్తకంఠంతో కోరుతున్నారు. జర్నలిస్టుల ఆందోళన తమరు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ధనరాజ్, ఘట్టమనేని సురేష్, రాంబాబు, కొండ్రు శ్రీకాంత్, గొర్ల శ్రీనివాసరావు, కందుల శ్రీకాంత్, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న అనగాని



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం బేతపూడి మాజీ ఉపసర్పంచ్ వాకా వెంకటేశ్వరరావు,మనవరాలును,నూతన దంపతులైన, బొర్రా క్రాంతి కుమార్, జ్ఞాన ప్రసన్నలక్ష్మి,లను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రేపల్లె శాసన సభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ గా ప్రేమ్ కుమార్



రేపల్లె, మేజర్‌న్యూస్: నగరం మండలం ఉల్లిపాలెం గ్రామానికి చెందిన ఈ మని ప్రేమ్ కుమార్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ గా నియమితులయ్యారు ఈ మేరకు జాతీయ చైర్మన్ తాళ్లూరి ప్రసన్నకుమార్ నుంచి ఆయన ఉత్తర్వులు అందుకున్నారు డా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి లో తనను ఎంపిక చేయటంతో ప్రజలకు సేవ చేసేందుకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణ తో నిర్వహించి అందరికీ అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాలలో పాలుపంచుకుంటానని ప్రేమ్ కుమార్ తెలిపారు. ఉన్నతమైన పదవిని చేపట్టిన ప్రేమ్ కుమార్ ను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, రేపల్లె నియోజకవర్గం వైఎస్‌ఆర్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఈవూరి గణేష్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, పట్టణ వైఎస్‌ఆర్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ, వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ బాపట్ల జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు చిత్రాల ఒబేద్,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రేమ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి నివాళులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షణ కోసం ఛత్రపతి విశేషంగా కృషి చేశారని,శత్రుమూకల గుండెల్లో సింహస్వప్నమై వీరోచితంగా పోరాటం చేశారని,కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రంథి నాగేంద్ర రావు,కొండపాటూరి వేణు,నాళం నరేష్ ,నిజాంపట్నం సత్యనారాయణ, కత్తుల రాము,తిరుమల శెట్టి పద్మ, వేముల రోజారాణి,జంపని శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: స్పందన ఫిర్యాదులపై సత్వరం చర్యలు తీసుకొని భాదితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను పరిష్కరించుటకు ఫిబ్రవరి 19న సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ స్పందన కార్యక్రమం నిర్వహించారు.పోలీస్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించి వారితో ముఖా ముఖిగా మాట్లాడి పూర్వాపరాలు అడిగి తెలుసుకుని వాటిని చట్ట పరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఆ ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, స్పందన ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ నిర్వహించిన స్పందన కార్యక్రమంలో మొత్తం 50 ఫిర్యాదులు స్వీకరించారు.ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ పి.మురళీకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవిష్కరిస్తున్న అన్న సత్రం క్యాలెండర్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అమృతలూరు మండలం గోవాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి సన్నిధిలో ని శ్రీ లీలా భవాని పద్మశాలీయ బహూత్ తమ సంఘం వారి అన్న సత్రం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.తెనాలి పట్టణానికి చెందిన శ్రీరామ్ స్టైల్స్ వారి సహకారంతో ముద్రించిన అన్న సత్రం క్యాలెండర్‌ను సోమవారం భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో అన్న సత్రం కమిటీ సభ్యులు క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దాత పెండెం రామకృష్ణ,అన్న సత్రం అధ్యక్షులు,కార్యదర్శి, ఉపాధ్యక్షులు,తదితర సభ్యులు పాల్గొన్నారు.

# పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి ఒకటో తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 35 పరీక్షా కేంద్రాలను నియమించామని, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 9,090 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 10,763 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. మొత్తంగా జిల్లా నుంచి 19,853 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని చెప్పారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 400 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 450 మంది ఉపాధ్యాయులను



ఇన్విజిలేటర్లుగా నియమించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను రెండు, కస్టోడియన్స్, సిట్టింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఆ సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లు మూత వేయించాలని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష సమయానికి తగినట్టుగా ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు. కేంద్రాల వద్ద విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ప్రాథమిక వైద్య కిట్టులు సిద్ధం చేసుకోవాలన్నారు. పరీక్షల కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతరం బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ పి.మహేష్, ఇంటర్మీడియట్ ఆర్ ఐ ఓ పి.యర్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ, డిపిఓ రవికుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఎస్ విజయమ్మ, ఆర్టీసీ ఆర్ఎం వి కృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఏవో కృష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠ భరితంగా బాపట్ల అంజుమన్ ఇస్లామియా కమిటీ ఎన్నికలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాప ట్ల అంజుమన్ ఇస్లామియా కమిటీకి ఆదివారం ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల్లో అంజుమన్ కమిటీ నూతన అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ రహీం జానీ కార్యదర్శిగా షేక్ అబ్దుల్ కరీం ఎన్నిక య్యా రు. ఆదివారం అర్ధరాత్రి వరకు జరిగిన ఓట్ల లెక్కిం పులో అంజుమన్ కమిటీ ఎన్నికల్లో విజయం సాధించిన కమిటీ పేర్లను ఎన్నికల అధికారి వి సత్యనారాయణ ప్రకటిం చారు. అంజుమన్ కమిటీ షేక్ బాజివలి, సంయుక్త కార్య దర్శిగా మహమ్మద్ రఫీ కోశాధికారిగా షేక్ మీరా సాహెబ్ కార్యవర్గ సభ్యులుగా అబ్దుల్ సత్తార్ షేక్ మౌలాలి షేక్ ఆదం, షేక్ ఖాసిం షేక్ ఖాదర్ బాష, అబ్దుల్ ముజీర్ ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహి ంచేందుకు డిఎస్పి వెంకటేశులు, పట్టణసిఐ శ్రీని వాసు లు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## హైందవ జాతి సూర్యుడు ఛత్రపతి శివాజీ: బండ్రెడ్డి రజిని



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం హితైషిణి నిలయం శీలం వారి పాలెం నందు విశ్వహిందూ పరిషత్ బాపట్ల పట్టణ అధ్యక్షురాలు బండ్రెడ్డి రజిని ఆధ్వర్యంలో శివాజీ జయంతిగా పిలవబడే ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ మహారాష్ట్రలోనే కాకుండా భారతదేశమంతటా గర్వించబడ్డాడు, అతను తన ప్రగతిశీల ఆలోచనలను,మతసహనం మరియు న్యాయం పట్ల అంచలంచలమైన నిబద్ధత కోసం జయంతిని జరుపుకుంటారని అన్నారు. శివాజీ మహారాజ్ విద్యను సమర్థించారని, మరాఠీ మరియు సంస్కృతం వంటి ప్రాంతీయ భాషలను ప్రోత్సహించారని, బలమైన పరిపాలన వ్యవస్థను స్థాపించారని ఆమె అన్నారు.అతని విధానాలు అందరినీ కలుపుకొని, అన్ని విశ్వాసాలు మరియు సంఘాలను గౌరవించేవి అని తెలియజేశారు. అసుర మూకలకు జ్ఞానమార్గంలోనే కాదు క్షాత్రంతో సమాధానం ఇవ్వగలమని చాటిచెప్పినహైందవజాతి సూర్యుడు అని కొనియాడి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల విశ్వహిందూ పరిషత్ సభ్యులు మద్దుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సినీ రచయిత కోన వెంకట్ జన్మదిన వేడుకలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: ప్రముఖ సినీ రచయిత నిర్మాత కోన వెంకట్ జన్మదిన వేడుకలు సోమవారం కర్లపాలెం వైసిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మొదటిగా కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షుడు ఏడుకొ ండల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేకును కట్ చేసి కోన వెంకట్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారామరెడ్డి మాట్లాడుతూ సినీ రంగంలో తనదైన ముద్ర వేసుకున్న కోన వెంకట్ ఇలా ంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నా రు. తన పంచ్ డైలాగులతో సినిమాకి సినీ పరిశ్రమకే కొత్త ట్రెండ్ సెట్ చేసిన కోన వెంకట్ భవిష్యత్తులో ఎన్నో గొప్ప చిత్రాలను తీసి అలరించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ వనజ ఉపాధ్యక్షులు సుబ్బారావు బుల్లయ్య జిల్లా కార్యదర్శి పరమానంద కుమార్ కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డి, బెనర్జీ, సినీ నటుడు జయ భరత్ రెడ్డి, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి ఆదాము అంకమ్మ ఎంపీటీసీలు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## అక్కయ్యపాలెం రైతు భరోసా కేంద్రంలో పిఎం కిసాన్ ఈకేవైసి నమోదు

వేటపాలెం, మేజర్‌న్యూస్: పీఎం కిసాన్ ఈ-కేవైసీ క్యాం పెయిన్ ఈనెల 12వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరుపు టలో భాగంగా సోమవారం అక్కయ్యపాలెం రైతు భరోసా కేంద్రం నందు క్యాంపెయిన్ నిర్వహించడం జరిగినది. ఇం దులో భాగంగా రైతులందరూ పిఎం కిసాన్ ఈ కేవైసీ చేయిం చుకోవాలని లేదంటే పిఎం కిసాన్ డబ్బులు జమ జమ చేయబడవని రైతులందరికీ తెలియజేయడం జరిగినది. మండలంలో 58 మంది పిఎం కిసాన్ కేవైసీ పెండి ంగ్ ఉన్నారని వారందరూ తొందరగా ఈ-కేవైసీ చేయిం చుకోవా లని మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ రైతు లందరికీ మనవి చేశారు. అదేవిధంగా ఈ-క్రాప్ బుకింగ్ 15వ తారీకు ఆఖరి తేదీ కాగా దీనిని 19వ తేదీ వరకు పొడిగిం చారు. అలాగే 22వ తారీకు వరకు ఈ క్రాఫ్ ఈ కేవైసీ చేయించుకునే అవకాశం ఉందని తెలియజేశారు. ఎవరైనా రైతులు ఈ క్రఫ్ చేయించుకోకుండా మిగిలిపోయి ఉంటే యాప్ వచ్చేంతవరకు ఈ-క్రాఫ్ నమోదు రైతు భరోసా కేంద్రా లలో చేస్తారని తెలియజేశారు. మొత్తం వేటపాలెం మండ లంలో 825 మంది రైతులు ఈ-క్రాప్ నమోదు చేసు



కున్నారని 2641 ఎకరాలు పంట నమోదు చేయడం జరిగి ందని అందులో ముఖ్య పంటలు వారి 238 ఎకరాలు, మినుము 1557ఎకరాలు, వేరుశనగ 486 మొక్కజొన్న 120 మిగిలిన కూరగాయలు తదుపరి 200 ఎకరాలు పంట నమో దు చేశారని తెలియజేశారు అందులో 706 మంది ఇ-కేవైసీ చేయించుకున్నారని 2333 ఎకరాలు ఇ-కేవైసీ పూర్తయిందని మిగిలిన రైతులందరూ తొందరగా ఈ-కేవైసీ చేయిం చుకోవాలరు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్, విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్స్ స్వాతి, రామారావు, శివ, రైతు సోదరులు పాల్గొన్నారు.

## తిరునాళ్లకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రాబోవు మహాశి వరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అమర్తులూరు మండలం గోవాడ గ్రామ ంలో వేంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు జరుగు తిరునాళ్ల సందర్భంగా అక్కడ జరగ వలసినటువంటి ఏర్పాట్లపై అందరూ ఉన్నతాధికారులతో రెవెన్యూ డివిజన్ అధికారిణి బి.ఎస్.హెలీ షారోన్ సోమ వారం సమీక్ష సమావేశం నిర్వహించి సదరు అందరూ అధికారులు తమ తమ విధులు పట్ల శ్రద్ధగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. దైవ దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు ఎటు వంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వ్యవస్థ ద్వారా ప్రత్యేకమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశం లో డి.ఎస్.పి.టి.మురళి కృష్ణ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈఈ మెరిట్ టెస్ట్‌లో జిల్లా టాపర్‌గా నిలిచిన పందిళ్లపల్లి విద్యార్థి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని మండలం పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన నాన్ గవర్నమెంట్ ఆర్గనైజషన్ (ఎన్‌జీఓ) ఆధ్వర్యంలో రాష్ట స్థాయిలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించబడిన ఈఈ మెరిట్ టెస్ట్‌లో మన పాఠశాలకు చెందిన 7వ తరగతి చదువుతున్న బట్ట లలిత్ సాయి విగ్నేష్ జిల్లా స్థాయిలో ప్రధమ స్థానం సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 17వ తేదీన విజయవాడలో జరిగిన అభినందన సభలో పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ మన విద్యార్థి లలిత్ సాయికి రూ.5వేలు నగదు, ప్రశంసా పత్రం



మెమోంటో అందించడం జరిగిందని తెలిపారు. తదుపరి పాఠశాల ఉపాధ్యాయులు వేణు గోపాల్, లలిత పరంజ్యోతి, నరసింహం, చైతన్య, శారద, మోహన్ రావు, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు విద్యార్థి లలిత సాయిని అభినందించారన్నారు.

## మొక్కలతోనే ప్రకృతి పథిలం

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణను పెంపొందించడానికి, పచ్చదనంతో కూడిన క్యాంపస్‌ను పెంపొందించడానికి సమిష్టి ప్రయత్నంలో, మార్కాపూర్‌లోని ఇందిరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సిఎస్ఈ విభాగం సోమవారం చెట్ల పెంపకం కార్యక్రమానికి నాయకత్వం వహించింది. 2024 నేషనల్ సర్వీస్



స్కీమ్ ఎన్ఎస్ఎస్ కార్యకలాపం కింద నిర్వహిం చబడిన ఈ పర్యావరణ స్పృహతో కూడిన కార్యక్రమన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మన్ వెన్నా హనుమ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషా ఈశ్వరన్ దూరదృష్టితో, సిఎస్సి విభాగాధిపతి హెచ్ఓడి కె.సురేంద్ర రెడ్డి అచంచెలమైన అంకితభావంతో మార్గనిర్దేశం చేయబడిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్ని విభాగాలు వారి సామూహిక నిర్వహణలో, కళాశాల సంఘం ప్రకృతి పరిరక్షణకు, క్యాంపస్ వాతావరణాన్ని పెంపొందించడానికి సహకరించాలన్నారు.

## 21న దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఈనెల 21వ తేదీ బుధవారం కనిగిరి నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమం కని గిరిలోని పవిత్ర ఫంక్షనల్ నందు జరుగుతుందని ప్రకా శం జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన వెలిగండ్ల మండల పరిషత్ అధ్యక్షులు కార్యాలయంలో గుంటక తిరుపతిరెడ్డి అధ్యక్షతన మండల వైయస్సార్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు




విజయసాయిరెడ్డి, మాజీ మంత్రివర్యులు ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జిల్లాలోని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలు వైఎస్ఆర్ పార్టీ జిల్లా స్థాయి నాయకులు హాజరవుతారని ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్పిటిసి రా మన తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, మండల సచివాలయం కన్వీనర్ పోలా సుబ్రహ్మణ్యం, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు, బీసీ సెల్ అధ్యక్షులు ఎలుక రమణయ్య, వైసీపీ సీనియర్ నాయకులు వై నాగూర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్ర రెడ్డి, రామన భాస్కర్ రెడ్డి, ఏలికే నారాయణ, వైఎస్ఆర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు మేము సిద్ధం.. మీరు సిద్ధమా ?

- వైసిపి నేతలకు ఇంటూరి నాగేశ్వరరావు సవాల్
- మా పాలన స్వర్ణయుగం... మీ పాలన రాతియుగం
- మరో 50 రోజుల్లో ప్రజలు వైసీపీని మడతపెట్టడం ఖాయం



కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చించటానికి తాము సిద్ధంగా ఉన్నామని అందుకు మీరు సిద్ధమా అని వైసిపి నేతలకు కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సవాల్ విసిరారు. సోమవారం కందుకూరులోని టిడిపి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అభివృద్ధిపై చర్చకి రావాలంటూ తమ నాయకుడు నారా చంద్రబాబునాయుడు ఇటీవల విసిరిన సవాల్ కు వైసీపీ నేతలు ఇంతవరకు స్పందించలేదని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన 120 కి పైగా సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే రద్దు చేశారని గుర్తు చేశారు. తెలుగుదేశం పాలన అనగానే నిరుద్యోగ భృతి, ఇన్నోవా కార్లు, పసుపు కుంకుమ, రుణమాఫీ, చంద్రన్న బీమా, అమరావతి, పోలవరం, పట్టిసీమ, ఒకటిన్నర లక్షల ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ, 16 లక్షల పెట్టుబడులు, 10 లక్షల ఉద్యోగాలు, చంద్రన్న కానుక... ఇలాంటివి ఎన్నో గుర్తొస్తాయని నాగేశ్వరరావు చెప్పారు. మరోవైపు జగన్ మోహన్ రెడ్డి పాలన గురించి చెప్పాలంటే గొడ్డలి పోటు, కోడి కత్తి, ఇసుక, మట్టి దోపిడీ, సంపూర్ణ మద్యపాన నిషేధం, పింక్ డైమండ్, వారంలో సిపిఎస్ రద్దు, ప్రతి ఏటా మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్... లాంటి ఉత్తుత్తి కబుర్లు తప్ప ఇంకేమీ కనిపించదన్నారు.

ఇవన్నీ గమనిస్తున్న ప్రజలు, రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు సిద్ధంగా ఉన్నారని నాగేశ్వరరావు అన్నారు. ఓటమిని ముందుగానే గ్రహించిన జగన్ మోహన్ రెడ్డి 77 మందిని ఎమ్మెల్యేలను బదిలీలు చేశారని, మిగిలిన వారిని కూడా మరో 50 రోజుల్లో మడత పెట్టేందుకు జనం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం

## ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరిచేయడానికి జనం సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సిద్ధం సభల్లో జగన్ చెప్పే మాటలన్నీ శుద్ధ అబద్ధాలు ఆశుద్ధాలు అని ఎవరిది అభివృద్ధి పాలనో ఎవరిది విధ్వంసపాలనో ప్రజలకు తెలుసని, బూటకపు ప్రసంగాలు ఆపి వైసిపి నాయకులు బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేందుకు వైసిపి నాయకులు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. జగన్ సిద్ధం అని సభలు పెట్టి ఆశుద్ధం మాటలు చెబుతున్నాడని 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్సే జగన్ కు రాజకీయంగా చివరి ఛాన్స్ అని చెప్పారు. ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్ మడత పెట్టాడని, మిగిలిన వాళ్ళను 50 రోజుల్లో జనం మడత పెడతారని ఎద్దేవా చేశారు. పది రూపాయలు ఇచ్చి 100 రూపాయలు దోచిన జగన్ సంక్షేమం గురించి చెప్పడమా అంటూ ప్రశ్నించారు. ఏ ఊరు చూసిన వైసిపి పాలనలోని ఐదేళ్ల విధ్వంసం కనిపిస్తుందని ధ్వజమెత్తారు. వందల కోట్లు ఖర్చు చేస్తూ అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారని జగన్ నోటి నుంచి వచ్చేవన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలేనని అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సహజ వనరుల దోపిడీ చేస్తూ ప్రతి స్కీం వెనుక స్కాం ఉంటుందన్నారు. భారతదేశంలోనే అత్యధిక ధనిక ముఖ్యమంత్రిగా మారిన జగన్ కు పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడుందన్నారు. అన్ని వర్గాలను మోసం చేసి జగన్ సామాజిక ద్రోహం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హత కూడా జగన్ రెడ్డికి లేదన్నారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్టీసీ, స్కూల్ బస్సులు లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగ భృతి,1.50 లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న భీమా, అమరావతి, 16 లక్షల కోట్ల పెట్టుబడులు, పది లక్షల ఉద్యోగాలు, పోలవరం గుర్తుకు వస్తాయన్నారు. జగన్ రెడ్డి పేరు చెబితే బాబాయిపై గొడ్డలి వేటు, కోడి కత్తి శ్రీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోకో, సాండ్, వైన్, మాఫియా, అధిక ధరలు, పన్నులు, చార్జీల పెంపు, అప్పులు, మోసాలు, దొంగ ఓట్లు, హింస రాజకీయాలు గుర్తుకొస్తాయన్నారు. రైతుల సబ్సిడీలు నిలిపివేసిన జగన్ కు అసలు రాయలసీమలో సభ పెట్టే అర్హత లేదని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# టిడిపి పాలనలోనే బిసిల అభివృద్ధి సాధ్యం

## - జయహో బిసి సభలో నూకసాని, ఎరిక్షన్







యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమం అట్ట హాసంగా జరిగింది. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ, యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, జిల్లా వాల్మీకి సాధికార సమితి కన్వీనర్ నల్లబోతుల రమాదేవిగారు పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్, సర్దార్ గౌతు లచ్చన్న, మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేశారు, అనంతరం నిర్వహించిన సభలో ప్రసంగించారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రతి ఒక్కరికి అన్యాయమే జరిగిందని తెలిపారు. చంద్రబాబు హయాంలోనే బీసీలకు న్యాయం చేకూరిందని తెలిపారు. బీసీలందరు చంద్రబాబు వెంటే ఉన్నారని, టిడిపి బీసీల పార్టీ అని అందరూ ఏకమై చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలని ఎరిక్షన్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కావలి టిడిపి ఇన్‌చార్జ్ పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కావ్య కృష్ణారెడ్డి పరిచయ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరినాగేశ్వరరావు పాల్గొన్నారు. మాజీ ఇంచార్జ్ మాలెపాటి సుబ్బానాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నెల్లూరు





పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, మాజీ మంత్రి వర్యులు పొంగూరు నారాయణ, ఎమ్మెల్సీ బి.రాంగోపాల్ రెడ్డి, ఉదయగిరి టీడీపీ ఇంచార్జి బొల్లినేని రామారావు,పాల్గొన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీని బలోపేతం చేసి రాష్ట్రంలో తెలుగుదేశంజెండా ఎగురవేయడంతోపాటు టిడిపిఅధినేత నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసేలా ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు.

# ఏపి ఐఐసి ఛైర్మన్ జంకెకు శుభాకాంక్షలు తెలిపిన మెట్టు

కొనకనమిట్ల,మేజర్‌న్యూస్:ఏపి ఐఐసి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జిల్లా వైకాపా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని సోమవారం తాడేపల్లిలో మాజీ జడ్పిటిసి,వైస్



ఎంపిపి మెట్టు వెంకటరెడ్డి,పైపులకొట్టు రమణారెడ్డి, చింతగుంట మాజీ సర్పంచ్ చంద్రశేఖరరెడ్డిలు కలిసి పూలమాలలు వేసి,శాలువా కప్పి,బొకేను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏపి ఐఐసి ఛైర్మన్ జంకెకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

పొదిలి,మేజర్‌న్యూస్: ఏపి ఐఐసి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జిల్లా వైకాపా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని సోమ వారం తాడేపల్లిలో మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరసింహారావు,రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధానకార్యదర్శి కందుల రాజశేఖర్,వాకా సుబ్బారెడ్డి,పాములపాడు మాజీ సర్పంచ్, ఎస్సీసెల్ నాయకులు జేమ్స్,పాశం శివనాగిరెడ్డి, ప్రతాప్, యద్దలపూడి మరయ దాసు, తోటకూర లక్ష్మయ్య,బండి నానిలు కలిసి పూలమాలలు వేసి,శాలువా కప్పి,బొకేను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.







# రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలి: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యతతో రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తే, రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక ఉప రవాణా కమీషనర్ వారి కార్యాలయంలో జరిగిన 35వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2024 ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పాల్గొని, నెల రోజుల పాటు జరిగిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సంధర్భంగా స్కూల్స్, కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్ధులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉత్తమ ప్రతిభ కనుపరచి ఆర్.టి.సి డ్రైవర్లుకు, ప్రవేటు వాహన డ్రైవర్లకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల రోజులుగా 35వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను రవాణా శాఖ వారి అధ్వర్యంలో నిర్వహిస్తూ జిల్లాలో అన్నీ వర్గాల ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పించడం, ఆయా వర్గాల ప్రజల నుండి సూచనలు, సలహాలు స్వీకరించడం జరిగిందన్నారు. ఏ ఏ కారణాల వలన, ఏ ఏ ప్రదేశాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నవి, ఆయా ప్రదేశాల్లో రహదారుల ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు జాతీయ భద్రతా మాసోత్సవాలను జిల్లాలో జరుపుకోవడం జరుగుచున్నద న్నారు. 2022 సంవత్సరంలో దేశంలో 1.68 లక్షల మంది రోడ్డు ప్రమాదాల వలన ప్రాణాలు కోల్పోవడం జరిగిందని, ఈ సంఖ్య క్యాన్సర్, మెడికల్ డెత్ కంటే ఎక్కువన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు దేశ వ్యాప్తంగా చర్చ జరగాలన్నారు. ప్రజలలో చాలా మందికి రహదారి నియమావళి పై అవగాహన లేకపోవడం, డ్రైవర్ల అవగాహన లోపం, బాధ్యత రాహిత్యం వలన చాలా ప్రమాదాలు జరుగు తున్నాయన్నారు. అడిషనల్ ఎస్.పి శ్రీధర్‌రావు మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ పెట్టుకోవడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్ లేకుండా వాహనాన్ని నడపడం వంటి జాగ్రత్తలు తీసుకోవడంతో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ను అరికట్టినట్లైతే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు. ఉప రవాణా కమీషనర్ శ్రీమతి సుశీల మాట్లాడుతూ ఈ సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 2024, జనవరి 20వ తేదీ నుండి ఈ నెల 19వ తేదీ వరకు 35వ జాతీయ రహదారుల భద్రత మాసోత్స వాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించుకోవడం జరిగింద న్నారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ డి.ఎస్.పి శ్రీనివాసరావు, రిమ్స్ సూపరింటెం డెంట్ డా. భగవాన్ నాయక్, ఆర్‌అండ్‌బిఎస్.ఈ దేవానందం, నేషనల్ హైవే ఆపరేషన్ మేనేజర్ ఆనంద సింగ్, తదితరులు మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ పెట్టుకోవడం వంటి చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను ఘననీయంగా తగ్గించ వచ్చని అన్నారు. అనంతరం పాటించవలసిన రోడ్డు భద్రతా నియమాలపై జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, కార్యక్ర మానికి హాజరైన అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికా రులు, సిబ్బంది, జిల్లా లారీ ఒనర్స్ అసోసియేషన్ అధ్య క్షులు అంజి బాబు, వివిధ మోటారు ట్రాన్స్పోర్ట్ యాజ మాన్యాల ప్రతినిధులు, వివిధ కళాశాలలకు చెందిన ప్రతినిధులు, డ్రైవర్లు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి పరీక్షలను సమర్ధంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎస్ ఎస్ సి పరీక్షలను అధి కారులు అత్యంత ప్రగడ్బందీతో సమర్ధంగా నిర్వహి ంచాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు తెలి పారు. ఎస్ ఎస్ సి పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖ అధికారులతో స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు.పదో తరగతి పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు ఉద యం తొమ్మిదిన్నర నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరుగుతాయన్నారు. 9,781 మంది బాలురు, 9,129 మంది బాలికలు పరీక్షలకు సిద్ధమవుతు న్నారన్నారు. మొత్తంగా జిల్లా నుంచి 18,910 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. ఇందుకోసం జిల్లాలో 108 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేశామన్నారు. పదో తరగతి ప్రశ్నాపత్రాలను భద్రపరచడానికి 29 పోలీస్ స్టేషన్లలో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేశామన్నారు. 108 మందిని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లు, మరో 108 మంది ఆయాశాఖల అధికారులు, 29 మంది కస్టోడియన్స్, 10 మంది రూట్ ఆఫీసర్లు, మరో పదిమంది అసిస్టెంట్ రూట్ ఆఫీసర్లను నియమించామ న్నారు.ఎస్ ఎస్ సి పరీక్షల ప్రశ్న పత్రాలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని కలెక్టర్ రంజిత్ బాషా చెప్పారు. ఫ్లయింగ్ స్క్వాడ్ కొరకు ఆరు బృందాలను, 1,064 మంది ఇన్విజిలేటర్ లను నియమించామన్నారు. 216 మంది పోలీస్ సిబ్బందిని, 216 మంది ఏఎన్ఎం లను నియమించగా, 22వ తేదీన ఓరియంటేషన్ నిర్వహిం చాలన్నారు. బాపట్ల హైస్కూల్లో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలీసు బందోబస్తు కొరకు అవసరమైన పోలీసులను నియమించాలన్నారు. పరీక్షల సమయం లో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, జిరాక్స్ సెంటర్లను మూత వేయించాల న్నారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సులు సకాలంలో నడపాల న్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ పి.మహేష్, జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ, డిపిఓ రవి కుమార్, ఇంటర్మీడియట్ ఆర్ ఐ ఓ పి.యర్రయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఎస్ విజయమ్మ, ఆర్టీసీ ఆర్ఎం వి కృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఏవో కృష్ణకాంత్, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ అర్జీకు పరిష్కారం చూపాలి: జేసీ గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్పందనలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి సహేతుకంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో 'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో 170కి పైగా అర్జీలు వచ్చాయన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను నిర్దిష్ట వ్యవధిలోగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీలను పరిష్కరించడంలో ఉన్నత ప్రమాణాలను పాటించాలని జాయింట్ కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ఉన్నత స్థాయి అధికారులకు కచ్చితంగా పంపాలన్నారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడారు.

కొన్ని అర్జీలు పరిశీలిస్తే....

1. పొన్నలూరు మండలం రెడ్డిపాలెం గ్రామం నుంచి డి.బ్రహ్మయ్య ఫోన్ చేశారు. వై.ఎస్.ఆర్.జలకళ క్రింద బోరు మంజూరైందని, త్వరితగతిన బోరు వేయాలని జాయింట్ కలెక్టర్ను కోరారు. ఈ సమస్యను పరిష్కరించాలని డ్వామా పి.డి. ని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

2. కనిగిరి మండలం తుమ్మగుంట గ్రామం నుంచి వి.శివకృష్ణ ఫోన్ చేశారు. సర్వే నెం.2473 లో గల తమ ఎకరాభూమి భేరి వాసవి అనే వారి పేరు మీద ఆన్లైన్ చేశారని, తమకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ను కోరారు. ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని కనిగిరి మండల తహశీల్దార్ న్ను ఆయన ఆదేశించారు. కనిగిరి మండలం పునుగోడు గ్రామం నుంచి ఎం. సుబ్బారెడ్డి ఫోన్ చేశారు. సర్వే నెం.272, ఖాతా నెం. 1206 లోని తమ భూమికి సంబంధించి 1బి రావడం లేదని జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని కనిగిరి తహశీల్దారు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్.శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, మాధురి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఒక్కసారి ఆలోచించండి తెలుగుదేశం పార్టీని గెలిపించండి: వేగేశన



బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సంయుక్తంగా ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట, జనసేన టిడిపి జనబాట కార్యక్రమం బాపట్ల మండలం,అడవి పంచాయతీ కొత్త ఓడరేవు, రామచంద్రాపురం, పాండురంగాపురం గ్రామాలలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి,జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టో ను మహిళామణులకు వివరించారు. అనంతరం తన గురించి వివరించే పుస్తకం మరియు చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు.ఈ సంధర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఒక్కసారి ఆలోచించండి తెలుగుదేశం పార్టీని గెలిపించండి.

**బాపట్లను అభివృద్ధి చేసి చూపిస్తా**

తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ 15వేలు అందజేయటం జరుగుతుందన్నారు. ఆడబిడ్డ నిది నుంచి 18ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీ కి నెలకు రూ 1500 లు అందజేయటం జరుగుతుందన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3గ్యాస్ సిలెండర్ లు ఇవ్వటం జరుగుతుందన్నారు .మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ నుండి పలు కుటుంబాలు టీడీపీ పార్టీలో చేరిక

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: నియోజకవర్గం లోని మార్కాపురం మండలంలో బోడపాడు గ్రామంలో బొగ్గు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌సి పాలెంలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయ ణరెడ్డి సమక్షంలో 50 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి తప్పు చేశామని వైసిపి పాలనలో ఎస్సీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది అని కందుల నారాయణరెడ్డితోనే ఎస్సీల అభివృద్ధి సాధ్యమని నమ్మి పార్టీలో చేరటం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసీపీ నాయకుల మోసపు మాటలు చెప్పి ఎస్సీ సోదరుల ఓట్లు కొల్లగొట్టారు అని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు పూర్తిగా ఎత్తివేసి ఎస్సీ సోదరులను మోసం చేశారని , ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఇతర రంగాలకు కేటాయించి ఎస్సీ పాలెంను దగా చేశారు అని అన్నారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మార్కాపు రం ప్రత్యేక జిల్లా సాధిస్తామని తద్వారా చుట్టుపక్కల గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతాయి అని తెలు గుదేశం పార్టీ అందించబోయే సూపర్ పథకాల వలన ముఖ్యంగా మహిళలు చాలా లబ్ధి పొందుతారని పథకా ల గురించి వివరించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేట పాలెం కూడలిలో ఎయిడ్స్‌పై కళాకారుల సహకారంతో కూడిన అవగాహనా కార్యక్రమం చీరాల మహిళా మండలి ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మీద 'కళా జాతర' అనే పేరుతో ప్రజల ముందుకు వచ్చామని, దీని ముఖ్య ఉద్దేశం ప్రజలలో ఎయిడ్స్‌పై అవగాహన, సూచనలు సలహాలు ఇవ్వడం ద్వారా వారి జీవితం అకాల మరణాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటారని తెలిపారు. హెచ్ఐవికి మందు లేదని, జాగ్రత్తలు పాటించడమే ఉత్తమ మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ జ్యోతి, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలు బాటసారులకు అన్నదానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ ఆహార ధాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ అభిమాని రామరాజు పర్య వేక్షణలో నిర్వహిస్తున్న రాజన్న ప్రసాదం సోమవారంకు 27 వ వారంకు చేరుకొంది. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ పేదలు బాటసారులు, వృద్ధులు 200 మందికి వెజిటబుల్ బిర్యానీ, కలియా, చికెన్ చారువా ,మజ్జిగను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాతపూడి మనోహర్, పిట్ల భల్లారెడ్డి,శ్రీకాంత్ ,ఎట్రా దుర్గారెడ్డి ,శ్రావణ్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో డిజిటల్ మేళా



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు సోమవారం ప్రథమ ఇన్ఫో పౌండేషన్ తరపున డిజిటల్ మేళా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, చీరాల ఉమేన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.ఫణి ఆధ్వర్యంలో జరిగిన ఈ మేళాలో ఇన్ఫోపౌండేషన్ ఓఎహ్ అయిన జీ.లోకరాజ్, కో ఆర్డినేటర్ వై.లక్ష్మి, టి.ఎల్.భాస్కర్ రావు సంచాలకులుగా ఎ.ధనలక్ష్మి, ఎం.సాయి, సంపూర్ణ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్ని కార్యక్రమం విజయవంతం చేసినట్లు యాజమాన్యం తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన బూచేపల్లి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మల్కాపురం గ్రామానికి చెందిన మండాది చిన శేషయ్యకు సిఎం రిలీఫ్ ఫండ్ నుండి 1లక్ష 20 వేల రూపాయలు దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అందచేశారు. సర్పంచ్ కాలేశావళి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్నతోనే రాష్ట్రం అభివృద్ధి



మార్టూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూ రి సాంబశివరావు అన్నారు. సోమవారం యద్దనపూడి మండలం పూనూరుకు చెందిన వైసీపీ 8వ వార్డు మెంబర్ పావు లూరి హరిబాబు, వైసిపి నాయకులు బొల్లినేని రామసుబ్బ య్యలు తెలుగు దేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండువాలు కప్పి ఆహ్వాని ంచారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం బిడ్డల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవస రం ఉందన్నారు. రాష్ట్రం గాడిలో పడాల ంటే మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోయపాటి సాంబయ్య, తెలుగు రైతు నియోజకవర్గ బత్తుల రాము, తెలుగు యువత మండల ప్రధా న కార్యదర్శి ఈదల అనిల్, టిడిపి సీనియర్ నాయకులు ఈదల రవి, మండవ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పర్చూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్వి రామారావు అన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం జరిగిన సిద్ధం సభలో ఒక ఛానల్ ఫోటోగ్రాఫర్ పై దాడి జరిగింది. ఈ విషయంపై పర్చూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మార్టూరు, యద్దనపూడి మండలాల జర్నలిస్టులు మార్టూరు సిఐ రాజశేఖర్ రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి సభలో వేలాదిమంది పోలీసులు,ప్రభుత్వ నిఘా సంస్థల సమక్షంలో జర్నలిస్టుపై విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని జర్నలిస్టులపై దాడి చేసిన వారికి 5 సంవత్సరాల కఠిన శిక్ష విధించడం జరుగుతుందని ఇటీవల సుప్రీంకోర్టు ఒక కేసులో చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సంఘటనను ప్రజాస్వామ్యులంతా తీవ్రంగా ఖండించాలని రామారావు సూచించారు. దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి తగు సాక్షాలతో కోర్టులో హాజరుపరచాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తానని సిఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అనంతరం తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్టూరు, యద్దనపూడి మండలాల పత్రికా జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర రావు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్అభివృద్ధి అధికారిగా సోమవారం పూర్తి బాధ్యతలు బుర్రి చంద్రశేఖర రావు చేపట్టారు. గతంలో తర్లుపాడు మండలం ఎంపీడీవోగా పని చేసిన ఎస్.నరసింహులు మాచర్ల జిల్లా వెల్దుర్తి మండలానికి ఈ ఏడాది 2024లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా బదిలీ కావడం జరిగింది. దీంతో స్థానిక కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న బుర్రి చంద్రశేఖర రావును ఎంపీడీవోగా పూర్తి బాధ్యతలు నిర్వహిం చాలని జిల్లా ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులు రావడం తో ఆయన సోమవారం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, సంబంధిత అధికారులు అందరూ ఆయనకు పూలమాలలు, శాలువలు కప్పి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పానుగంటి ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, టైపిస్ట్ ఏసిహెచ్ బ్రహ్మనాయుడు, కంప్యూట ర్ ఆపరేటర్ ఎస్కే రహంతుల్లా, అనిల్, ఏపీవో ఏడుకొం డలు, జేఈ పెద్దన్న, టెక్నికల్ అసిస్టెంట్లు వెంకట శివారెడ్డి, వెంకటేశ్వర్లు,, పి బిస్మిల్లా ఖాన్, మహేష్, షేక్ మహబూబ్ బాషా, ది మహమ్మద్ రఫీ, షేక్ షేక్షావలి పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత భవిత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కమిషనర్ వి.శ్రీ నివాసరావు గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత ఉన్నత పాఠశాలలో ప్రతి రోజు ఉద యం పూట జరుతున్న ప్రతిజ్ఞ కార్యక్రమంలో సోమవారం హాజరైన గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వి.శ్రీనివా సరావు ప్రతిజ్ఞ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత విద్యార్థు లను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత భవిత ప్రతి ఒక్క విద్యార్థిని క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై ఉపాధ్యాయులు చెప్పే పాటలను శ్రద్ధగా వినితోటి వారికి తోచిన రీతిలో సహాయం అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉంటుది చదువుతో పాటు క్రీడా పోటీలు చురుగ్గా పాల్గొంటూ ఉండాలి. ముఖ్యంగా మార్చి 18వతేది నుంచి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న తరుణంలో విద్యార్థినులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించింది జన్మని చ్చిన తల్లి తండ్రులకు చదువుకున్న పాఠశాలకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు మన ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణ్ రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సమిష్టిగా పనిచేద్దాం-వంద శాతం పన్నులు వసూలు చేద్దాం

### - నగర పంచాయతీ కమిషనర్ వి.శ్రీనివాసరావు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని ఇంటి పన్ను నీటి పన్ను ఖాళీ స్థలముల పన్నులు బకాయిలు ఉన్న గృహ యజమానుల వద్దకు సచివాలయ సిబ్బంది బిల్ కలెక్టర్లు వాలంటీర్స్ బృందంగా ఏర్పడి కొంగలవీడు సచివాలయ పరిధిలోని పలు విధుల్లో పన్ను నగదును వసూలు చేస్తున్న తీరును సోమవారము నాడు గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వి.శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతు ప్రతి ఒక్కరూ బకాయిలుగా ఉన్న పన్నులను వెంటనే చెల్లించి రసీదును పొంది నగర పంచాయతీ పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని చెత్తను రహదారులపై వీధుల్లో కాలువల్లో పార వేయకుండా మీకు ఇచ్చిన డబ్బాలోనే చెత్తను వేసి చెత్త సేకరణకు వస్తున్న రిక్షావారికి అందించి పరిసరాల పరిశుభ్రతను పాటించాల్సిన అవసరం మనందరిపై ఉంది అన్నారు.

## గృహ ప్రవేశ వేడుకల్లో బూచేపల్లి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామములో గోపు శ్రీనివాస రెడ్డి గృహ ప్రవేశ కార్యక్రమం లో దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్ర సాద్ రెడ్డి పాల్గొన్నారు. గోపు శ్రీనివా సరెడ్డి, బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డిని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సొసైటి అధ్యక్షులు యాడిక యలమందా రెడ్డి, మాజీ ఛైర్మన్ కటకం శెట్టి శ్రీనివాసరావు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు పి.దేవదానం, జీ.యోగి రెడ్డి, గుజ్జుల తిరుపతిరెడ్డి, వై.మధు, కొండారెడ్డి, భీమిరెడ్డి నాగమల్లేశ్వర్ రెడ్డి, వైకాపా జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జక్కుల రామకృష్ణ, ఎస్.కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల మీద దాడి పిరికి పంద చర్య



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: జనసేన నేత పవన్ కళ్యాణ్ మీద అక్రమ కేసులు,జర్నలిస్టల మీద దాడులకు సిద్ధం కావడం, పిరికి పందల చర్యగా రుజువయ్యిందని,కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ రాప్తాడు సిద్ధం సభలో జర్నలిస్ట్ మీద దాడి సభ్య సమాజం కు అవమానమని,పవన్ కళ్యాణ్ మీద అక్రమ కేసులు,అధికార దుర్వినియోగానికి నిదర్శనమని శ్రీనివాసరావు అన్నారు.పవన్ కళ్యాణ్ మీద లక్ష తప్పుడు కేసులు పెట్టిన జగన్ పులి కాదు పిల్లి అని, జనసేన అధ్యక్షుడు పవన్ పై ఎన్ని కేసులు పెట్టినా,జగన్ కు గెలుపు అసాధ్యమని వేల్పూరి పేర్కొన్నారు.జర్నలిస్ట్ లు,ఆత్మగౌరవం కు నిలువెత్తు నిదర్శనం అని తెలిపారు.జర్నలిస్ట్ ల మీద దాడి అంటే ప్రజాస్వామ్య మీద దాడి చేసినట్లుగా భావించాల న్నారు.జగన్ సేవకుడుగా కాకుండా, రాక్షసుడు గా మారడం సిగ్గుచేటని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి అ న్నారు.పోలీసుల వైఫల్యం వల్లే ఘటన జరిగింది,కావున ఎస్.పి,డిఐజి లను సస్పెండ్ చేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

# ప్రశాంత ఎన్నికలకు మనం సిద్ధంకావాలి

## -డీఎస్పీ వరప్రసాద్

చీరాల, మేజర్ న్యూస్: ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా మనమందరం సిద్ధం కావాలని డీఎస్పీ వరప్రసాద్ సూచించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలోని కళా ప్రాంగణంలో సార్వత్రిక ఎన్నికలపై అవగాహన కార్యక్రమాన్ని డీఎస్పీ వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వరప్రసాద్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని, నిస్పక్ష పాతం గా మనమందరం విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ, రెండో పట్టణ, గ్రామీణ, ఇంకొల్లు, అద్ధంకి పట్టణం, అద్ధంకి గ్రామీణం సీఐలు పి శేషగిరిరావు, కె సోమశేఖర్, ఎన్ సత్యనారాయణ, బి శ్రీనివాసరావు, పి కృష్ణయ్య, ఎ శివరామకృష్ణరెడ్డి, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవు

## -మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి రామకృష్ణారెడ్డి

చీరాల, మేజర్‌న్యూస్: వాహన చోదకులు నిబంధనలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలు అనేవి జరగవని మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి రామకృష్ణారెడి సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో వాహన చోధకులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనాలు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని సూచించారు. అదే విధంగా నడిచే వారు నిర్ధేశించిన రోడ్డులో మాత్రమే నడవాలని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాలలో ఎక్కించుకోకూడదని సూచించారు. నిబంధనలు అతిక్రించని వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది జ్యోతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# యడం బాలాజీని కలిసిన సీఐ, ఎస్సైలు

ఎర్చూరు, మేజర్ న్యూస్: పర్చూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించిన యడం బాలాజిని సీఐ మరియు ఎస్సైలు కలుసు కున్నారు. చీరాలలోని యడం బాలాజీని సోమవారం ఇంకొల్లు సీఐ బత్తుల శ్రీనివాస రావుతో పాటు ఎస్సైలు మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్ఛం అందజేశారు. యడం బాలాజీని కలిసిన వారిలో సీఐ శ్రీనివాసరావుతో పాటు కారంచేడు ఎస్సై సురేష్, యద్దనపూడి ఎస్సై నాగశ్రీను, చిన్నగంజాం ఎస్సై శ్రీనివాస్ తదితరులున్నారు.



# జర్నలిస్ట్‌పై దాడి చేసిన వారిని ఉరి తీయాలి

## – మద్దతు తెలిపిన టిడిపి ఇంచార్జి ఎంఎం కొండయ్య

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: జర్నలిస్టుపై దాడి చేసిన వారిని నడిరోడ్డుపై ఉరితీయాలని పలువురు జర్నలిస్టు సంఘ నాయకులు మండి పడ్డారు. స్థానిక గడియార స్థంభం కూడలి వద్ద సోమవారం అనంతపురం జిల్లా రాపాడు ఆంధ్రజ్యోతి జర్నలిస్టు శ్రీకృష్ణపై దాడి చేసిన వైసీపీ రౌడీ మూకలను తక్షణమే అరెస్టు భావప్రకటన స్వేచ్ఛను కాపాడాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నియోజక వర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్యతో పాటు జనసేన పార్టీ నాయకులు జర్నలిస్టులకు మద్దతుగా పట్టణంలో ర్యాలి నిర్వహించిన అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించి, రాజ్యాంగ హక్కులను అధికారంలో ఉన్న రాజకీయ నాయకులు ఉల్లఘిస్తున్నారని వారికి మంచి బుద్దిని అందజేయాలని వినతిపత్రాన్ని అందజేసి, విలేకర్లు అంబేద్కర్‌ను కోరుకున్నారు. అనంతరం ఎంఎం కొండయ్య మాట్లాడుతూ విలేకర్లపై దాడులు పునరావృతం కాకుండా అధికార మదంతో ప్రవర్తించే వారికి బుద్ధి వచ్చే విధంగా బహిరంగ ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యం గౌరీ అమర్నాథ్, గూడూరు శివరాం ప్రసాద్, గజవల్లి శ్రీనివాసరావు, కౌతారపు జనార్ధనరావు, కొమ్మనబోయిన రజని, లావేటి శ్రీనివాసతేజ, నాగేశ్వరరావు, బాబు, కర్పూరపు సుబ్బలక్ష్మి, కిషోర్, బాలసుబ్రమణ్యం, తదితర టిడిపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# జంకె వెంకటరెడ్డి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలి

మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపిఐఐసి)చైర్మన్ గా సోమవారం బాధ్యతలు చేపట్టిన వైకాపా ప్రకాశం జిల్లా అధ్యక్షులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మార్కాపురం వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు. పార్టీ కోసం చిత్తుశుద్దితో పనిచేసే జంకె వెంకట్ రెడ్డి నేతకు వైసీపీ అధిష్టానం కూడా సమీప భవిష్యత్తులో రాజ్యసభ అంతకంటే ఉన్నతమైన పదవులు ఇచ్చి ఆయన్ని గౌరవిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. పార్టీ నేతలను కలుపుకొని వెళ్లే జంకె వెంకట్ రెడ్డికి మార్కాపురం నియోజకవర్గంలో పార్టీ నేతలు, కార్యకర్తల అండదండలు పుష్కలంగా ఉన్నాయని తెలియజేశారు. సమీప భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానం ను జంకె వెంకట్ రెడ్డి అధిరోహిస్తారని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ అభిప్రాయపడ్డారు.

# బ్యాంకు అధికారి ఇంట్లో చోరీ

## - 60 సవర్ల బంగారం, లక్ష నగదు, వెండి ఆభరణాలు అపహరణ

అద్దంకి , మేజర్ న్యూస్: అద్దంకి పట్టణంలోని రామ్ నగర్ లో నివాస ముంటున్న బ్యాంక్ అధికారి ఇంట్లో ఆదివారం రాత్రి దొంగతనం జరిగింది. 60 సవర్ల బంగారు ఆభరణాలు, లక్ష రూపాయల నగదు, వెండి ఆభరణాలు అపహరణకు గుర య్యాయి. అందిన సమాచారం మేరకు బ్యాంకు అధికారిగా పనిచేస్తున్న అరవింద్ కుటుంబం శనివారం కొరిసపాడు మండలం కుర్రవానిపాలెం వెళ్లారు. వారు తిరిగి సోమవారం ఉదయం ఇంటికి చేరుకున్నారు. ఇంటి గేటు తలుపు తీసేందుకు చూడగా వాటి తాళాలు తెరిచి ఉన్నాయి. ఇంటి లోనికి ప్రవేశించగా బీరువాలోని వస్తువులు బట్టలు అన్ని చంద్రవందరగా పడి ఉండడాన్ని గమనించి దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సీఐ కృష్ణయ్య సంఘటన స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఇతరులు ఎవరూ లోనికి రాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాపట్ల నుంచి డాగ్ స్క్వాడ్, వేలిముద్రం నిపుణులను తప్పిస్తామన్నారు. ఇంటిలో 60 సవర్ల బంగారంతో పాటు లక్ష రూపాయల నగదు వెండి ఆభరణాలు తో పాటు కొన్ని కీలక పత్రాలు కూడా అపహరణకు గురైనట్లు బాధితుడు తెలిపాడు.



# జంకెకి అభినందనల వెల్లువ

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్‌గా విజయవాడలో సోమవారం ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల అనంతరం ఆ శాఖ ఎండి ప్రవీణ్ కుమార్, గిద్దలూరు ఎమ్మెల్యే, వైసీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా రాంబాబు విజయవాడలోని వారి ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని ఎమ్మెల్యే అన్నా శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఏఎంసీ చైర్మన్ షంషిర్ అలీబేగ్, ఏయంసి డైరెక్టర్ పిఎల్‌పి యాదవ్, ప్రముఖ వైద్యులు మాగ్బులు బాషా, వైకాపా మాజీ, ప్రస్తుత ఎంపీపీలు, ఎంపిటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మార్కాపురం నియోజకవర్గ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పలువురు వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎస్ఐ కోటయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా నాయకులు

పొదిలి,మేజర్‌న్యూస్: ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన జి కోటయ్యను సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా ఎస్ఐ కోటయ్యకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎస్ఐను కలిసిన వారిలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి,కసిరెడ్డి రమణారెడ్డి,ముక్కు శ్రీనివాసరెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి,రియాజ్,ఖాశింబాష తదితరులు ఉన్నారు.





# వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో కృష్ణచైతన్య

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని కంభం రోడ్డులో వెలసిన వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సోమవారం జరిగిన కళ్యాణ మహోత్సవంలో గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య పాల్గొన్నారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని కృష్ణ చైతన్య దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ నిర్వా హకులు, కమిటీ సభ్యులు కృష్ణ చైతన్యని ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందచేశారు.



# ఏబిఎం ఆస్తులను కాపాడాలని సబ్ కలెక్టర్‌కు పాస్టర్ల వినతి

మార్కాపురం, మేజర్‌న్యూస్: అన్యాక్రాంతమవుతున్న ఎ.బి.ఎం ఆస్తులను కాపాడాలని ప్రకాశం జిల్లా మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ అధ్యక్షులు జె.దేవ నందం డిమాండ్ చేశారు. సోమవారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 6 మండలాల పాస్టర్లు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. అక్రమ కట్టడాలను కూల్చాలని హైకోర్టు నోటీసులు ఇచ్చి, ఏడాది అయినప్పటికీ కూడా అధికారులు స్పందించట్లేదని సబ్ కలెక్టర్ కు వివరించారు. అమెరికన్ బాప్టిస్ట్ మిషనరీస్ విద్య, వైద్యం కోసం అణగారిన వర్గాల ప్రజలకు ఇస్తే ధన బలం కలిగిన వారు అన్యాక్రాంతం చేసుకుని అనుభవిస్తూ లక్షలు దండుకుంటున్నారని పాస్టర్ విజయ్ భాస్కర్ ఆరోపించారు. ప్రభుత్వం న్యాయం చేసి ఏబీఎం ఆస్తులను తిరిగి అప్పజెప్పాలని కోరారు. జడి లక్ష్మయ్య, చిలక చక్రవర్తి, ఉప్పలపాటి చిన్న కాశయ్య, నార్నెపాటి అబ్రహాం డానియేల్, ఎనిబెర సామ్యేలు, బూదాల ప్రేమకుమార్, పాస్టర్ జెడ్డా పీటర్, పాస్టర్ పి.ఆండ్రూస్, పాస్టర్ పి.సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు.



# రబీ సీజన్ ఈ-పంట నమోదు తనిఖీ

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా మండలంలోని చింతకుంట, తిప్పాయపాలెం, మిట్టమీదపల్లి గ్రామాల పరిధిలో రబీ సీజన్‌లో 2023-24లో గ్రామ వ్యవసాయ సహాయకులు సాగులో ఉన్న వివిధ పంటలను ఈ-పంట నమోదు చేయడం జరిగింది. అందులో భాగంగా ఆయా సర్వే నెంబర్ల యందు రైతులు పంటలు వేశారా లేదా అని ఆయన తనికీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రైతుల ద్వారా వివిధ పంటలలో ఆచరిస్తున్న పద్ధతులు, నీటి యాజమాన్య పద్ధతులు, దిగుబడులను గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్రామంలో సాగు చేస్తున్న వివిధ పంటలను ఎప్పటికప్పుడు ఎలాంటి అవకతవకలు లేకుండా సాగుదరుని పూర్తి వివరాలతో పంట నమోదు చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఏ.డీ.ఏ రమాదేవి, ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, హెచ్.ఓ రమేష్ బాబు, చింతకుంట, భూపతిపల్లి వీ.ఏ.ఎలు వెంకటేశ్వర రెడ్డి , రమణీ , గ్రామ సర్వేయర్ సుబ్బారెడ్డి, వీ.ఆర్.ఓలు పరుశురాం, మాబువలి, రైతులు పాల్గొన్నారు.



## ఏపీ ఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డికి ఘన సన్మానం

ఎర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఏపీఐఐసీ నూతన చైర్మన్‌గా సోమవారం విజయవాడలో బాధ్యతలు స్వీకరించిన వైకాపా జిల్లా అధ్యక్షులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డిని మంగళగిరిలో ఎర్రగొండపాలెం నియోజకవర్గపు వైయస్సార్‌సిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాస రెడ్డి, గంటవానిపల్లి సర్పంచ్ యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జోగి వెంకట నారాయణ, యక్కంటి మల్లారెడ్డి,యక్కంటి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నిస్వార్థ రాజకీయ సేవకుడు మాజీ మంత్రి కాటూరి

### – దివంగత మాజీ మంత్రి కాటూరి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

పొదిలి, మేజర్‌న్యూస్: నిస్వార్థ రాజకీయ సేవకుడు దివంగత మాజీ మంత్రి కాటూరి నారాయణస్వామి అని టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ,మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డిలు అన్నారు.సోమవారం స్థానిక పెద్దబస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేయనున్న దివంగత మంత్రి కాటూరి విగ్రహ ఏర్పాటుకు వారు భూమి పూజ చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మంత్రి కాటూరి రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర వేసుకొని నీతిగల రాజకీయాలు చేశారని కొనియాడారు. నేటి తరం నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.తొలుత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నవాళర్పించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి,పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష,రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష,జిల్లా లీగల్‌సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్, జిల్లా కార్యదర్శులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,పొల్లా నరసింహారావుయాదవ్, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి ఎంఎ ఆకీబ్అహ్మద్,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను,మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, కొండాయపాలెం సర్పంచ్ సన్నెబోయిన సుబ్బారావు, మాజీ ఎంపిటిసిలు మాంసాహెబ్, గాలిముట్టి నరసింహారావు, మహిళా నాయకులు షేక్ షహనాజ్‌బేగం,షేక్ మెహరున్నీసాబేగం, మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున,షేక్ షాహీద్,వీరిశెట్టి సురేష్,షేక్ మౌలాలి,గన్‌మెన్ నజీర్,షేక్ సందానీ,ముల్లా ఖయ్యుం,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ,ముల్లా నాయబ్‌రసూల్,టెంట్‌హౌస్ రాము,ముని శ్రీను,మద్దిరాల నరసింహారెడ్డి,షేక్ అల్లబకాష్,యూత్ నాయకులు షేక్ కాలేషా,మొహ్మద్ తదితరులు పాల్గొన్నారు.





## పొదిలి,కొనకనమిట్ల,తర్లుపాడు మండల అధ్యక్షులుగా నసరుద్దీన్, ధర్నాసి, బడేసాహెబ్

పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా సీనియర్ నాయకులు షేక్ నసరుద్దీన్,ధర్నాసి సుబ్బారావు,షేక్ బడేసాహెబ్‌లు నియమితులయ్యారు. మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఈదా సుదాకర్‌రెడ్డి చేతుల మీదుగా మార్కాపురం సమన్వయకర్త సయ్యద్ జావిద్‌అన్వర్ ఆధ్వర్యంలో నియామక పత్రాలు అందుకున్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో పార్టీ మండల అధ్యక్షులుగా నియమించారని,వారి నమ్మకాన్ని ఒమ్ము చేయమన్నారు.ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల రావడంతో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందన్నారు.ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కావాలని కోరుకుంటున్నారని ఆ కల రానున్న ఎన్నికల్లో నెరవేరబోతుందన్నారు.కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు తమ శక్తికి మించి కష్టపడి పనిచేస్తామన్నారు. నాయకులు, కారయకర్తలు, అభిమానులు సమన్వయంతో కష్టపడి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించు కుందామన్నారు. తమకు పదవులు రావడానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు ఈదా సుదాకర్‌రెడ్డి,మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త సయ్యద్ జావిద్‌అన్వర్ లకు వారు ప్రత్యేక కృజ్ఞతలు తెలియజేశారు. పొదిలి,కొనకనమిట్ల,తర్లుపాడు మండాల మండల అధ్యక్షులుగా నియమితులైన షేక్ నసరుద్దీన్,దర్నాసి సుబ్బారావు,షేక్ బడేసాహెలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలియజేశారు.







## పోలింగ్ బూతులను పరిశీలించిన అధికారులు

పొదిలి,మేజర్‌న్యూస్ : మండంలోని పలు గ్రామాల పోలింగ్ బూతులను తహసిల్దార్ మహ్మద్ జియా, సిఐ మల్లిఖార్జునరావు, ఎస్సై కోటయ్య పరిశీలించారు. కుంచేపల్లి, ఉన్నగురవాయపాలెం గ్రామాలలో బూతులను పరిశీలించి ఆయా గ్రామాలలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సాదారణ ఎన్నికలకు సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అన్ని గ్రామాలలోని బూతులను పరిశీలించటంతో పాటు, స్థానికులతో మాట్లాడి అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వీరి వెంట విఆర్ఓ కిలారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశలోనే క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలి



వలేటివారి పాలెం,మేజర్ న్యూస్: జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే విద్యార్థి దశలోనే పట్టుదల,క్రమశిక్షణ ముఖ్యమని నలదలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య అన్నారు. సోమవారం నలదల పూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం, పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కంచర్ల రామయ్య మాట్లాడుతూ విద్యార్థి ఎదుగుదలకు క్రమశిక్షణ ముఖ్యమని అన్నారు. తాను ఈ పాఠశాల పూర్వ విద్యార్థి అని గేటు ఏర్పాటు చేయించాను అని తెలిపారు. ఆరు నుండి పదవ తరగతి వరకు ఉత్తమ విద్యార్థులకు ఈ ఏడాది నుంచే బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ పరీక్షలు రాయదలచిన పదవ తరగతి విద్యార్థులకు తమ కళాశాలలోనే ప్రత్యేక కోచింగ్ ఇచ్చి తమ కళాశాలలోనే చేర్చుకుంటామని తెలిపారు. ముఖ్యంగా బీటెక్ కోర్సులో నలద లపూర్ హై స్కూల్ విద్యార్థులకు ఫీజు రాయితీతో చేర్చుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయిని పి వి ఈ పద్మావతి, గ్రామ మాజీ సర్పంచ్ ఉన్నం వెంకటేశ్వర్లు విద్యార్థులు ఒక్కొక్కరికి 170 రూపాయలు విలువచేసే జిప్ ఫైళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈ ఓ మల్లికార్జున రావు, పాఠశాల హెచ్ఎం మాధవరావు, కెజిబివి ప్రత్యేక అధికారి గోవర్ధిని, ముప్పాళ్ళ హెచ్ఎం కే ఆదాము, పినాకిని గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఏపి మహిళా హెల్త్ ఎంప్లాయస్ యూనియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా విజయ

పొదిలి,మేజర్‌న్యూస్: ఏపి మహిళా హెల్త్ ఎంప్లాయస్ యూనియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా స్థానిక ఒకటవ సచివాలయంలో ఏఎన్ఎంగా పనిచేస్తున్న కె విజయను ఎన్నుకున్నారు.అలాగే ఆముదాలపల్లి సచివాలయంలో ఏఎన్ఎంగా పని చేస్తున్న నాగభూషణమ్మ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు.వీరిని పలువురు అభినందించారు.



## సహృదయ ఫౌండేషన్ నిరుపేద మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: సబ్కా మాలిక్ ఏక్ హై అందరి దేవుడు ఒక్కరే అనే నినాదంతో మానవసేవే మాధవ సేవగా భావించి అనునిత్యం ప్రతిరోజు నిరుపేద పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో మనం ఖర్చు పెట్టే ప్రతి రూపాయి నిరుపేద పేద ప్రజల చెంతకు చేరాలనే ఆశయంతో ప్రతిరోజు ఏదో ఒక సేవా కార్యక్రమంతో ముందుకు సాగుతున్నటువంటి తరుణంలో భాగంగా నేడు మార్కాపురం పట్టణానికి చెందిన ఒంటరి మహిళలు అయినటువంటి మౌలాని గుర్రమ్మలకు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మౌలానికి కాలు విరిగి గురమ్మకు చెయ్యి విరిగి ఏ పని చేసుకోలేక ఎటువంటి జీవనాధారం లేక వచ్చే పింఛన్ మీద ఆధారపడి బ్రతుకు జీవనం దుర్లభంగా మారడంతో సహాయం చేసే వారు లేక ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్న తరుణంలో నేనున్నాను అంటూ సహృదయ ఫౌండేషన్ ముందుకు వచ్చి కొండంత ధైర్యాన్ని భరోసానిచ్చి 'మెహబూబీ' దాత ఆర్థిక సహకారంతో మౌలాని గుర్రమ్మలకు దాదాపు రెండు నెలలకు సరిపడి బియ్యము నిత్యవసర సరుకులు కూరగాయలు అందజేయడం జరిగినది. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన మెహబూబీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇటువంటి నిరుపేద పేద ప్రజలను ఆదుకొని వారికి ఆర్థిక సహాయం అందజేయాలన్నచో 9603580633 ఈ నెంబర్‌ని సంప్రదించవలసినదిగా హోంగార్డు చెన్నుపల్లి కాశయ్య తెలియజేశారు. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమంలో సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొల్లి విజయలక్ష్మి, డాక్టర్ కొల్లి ప్రణవి, మెహబూబీ, హోంగార్డు చెన్నుపల్లి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.



## సేవకు ప్రతిరూపం 'నాల్గో సింహం'

- చీమకుర్తిలో హోంగార్డు కుమారి వైద్యఖర్చుల కోసం
- రూ.50 వేలు ఆర్థిక సాహాయం చేసిన బల్లికురవ ఎస్.ఐ.పి.నాగశివారెడ్డి
- విధులల్లోను, సేవలల్లోను ఎస్.ఐ.నాగశివారెడ్డికి ప్రశంసల జల్లు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః పోలీసులు అనగానే మానవత్వం లేని క్రూరపు చర్యలతోకూడుకున్న వ్యవస్థగా ఎక్కువ మంది భావిస్తుంటారు. కాని పోలీసులల్లో కూడా మానవత్వంతో కూడి.. మనుషలతో మమేకమయ్యే వ్యక్తిత్వం గల పోలీసులు కూడా ఉంటారని దీనికి బల్లికురవ ఎస్.ఐ.పి.నాగశివారెడ్డి నిదర్శనమని చెప్పుకోవచ్చు....

ప్రస్తుతం బల్లికురవ ఎస్.ఐ.గా పనిచేస్తున్న పి.నాగశివారెడ్డి గతంలో అత్యంత క్లిష్టపరిస్థితులైన కరోనా సమయంలో చీమకుర్తి ఎస్.ఐ.గా పి.నాగశివారెడ్డి రెండున్నర సంవత్సరాలు పనిచేశారు. తనతో పాటు చీమకుర్తిలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న దుడ్డు కుమారికి అత్యంత దుర్భరమైన పరిస్థితులు ఎదురయ్యాయి. అనుకోని విధంగా బోన్ క్యాన్సర్ ఉందని తెలియటంతో కుటుంబ సభ్యులంతా మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి అవుతున్నారు. హోంగార్డు కుమారి కుటుంబ సభ్యుల పరిస్థితి తెలుసుకున్న బల్లికురవ ఎస్.ఐ.పి.నాగశివారెడ్డి సోమవారం ఉదయం చీమకుర్తి పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో నివాసం ఉంటున్న హోంగార్డు దుడ్డు కుమారి ఇంటి వద్దకు వచ్చి ఆమెను ఎస్.ఐ.పి. నాగశివారెడ్డి పరా మర్శించి మనోధైర్యం కల్పించారు. ఆమె వెద్య ఖర్చుల నిమిత్తం ఎస్.ఐ.పి.నాగశివారెడ్డి రూ.50 వేలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. చీమకుర్తి స్టేషన్‌లో నాగశివారెడ్డి పనిచేసిన సమయంలో కూడా కరోనా బీభత్సం సృష్టిస్తున్న సమయంలో తోటి కానిస్టేబుల్ కరోనా బారి నుంచి మెరుగైన కార్పోరేట్ వైద్యం అందించేలా తగిన చర్యలు చేపట్టి తన సిబ్బంది అన్న బాధ్యత కంటే కుటుంబ సభ్యుడిగా భావించి తన మానవత్వాన్ని కాపాడాడు. అంతే కాకుండా మండల పరిధిలోనే కాకుండా వివిధ ప్రాంతాలల్లో సామాజిక సహాయక కార్యక్రమాలకు తన వంతు సహాయం అందిస్తూ ఉండేవారని, చీమకుర్తి పోలీసు స్టేషన్ నుండి బదిలీ అయ్యి సంతమాగులూరు, మేదరమెట్ల నుండి బల్లికురవలో ప్రస్తుతం ఎస్.ఐ.గా పనిచేస్తున్న పి.నాగశివారెడ్డి తన విధులను బాధ్యతాయుతంగా చేస్తూనే, మానవతా దృక్పథంతో ప్రజల మన్ననలు పొందేలా తన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎస్.ఐ.పి.నాగశివారెడ్డిని విధులల్లోనే కాకుండా మరియు సేవలల్లోనూ బేష్ అంటూ ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.



# బాబుషూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీలో పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని పట్టణంలోని 27, 28వ వార్డుల పరిధిలోని కోటుబజారు, రజక పాలెం ప్రాంతాల్లో నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి టిడిపిప్రభుత్వంలో జరగబోయే మేలును వివరించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో పడుతున్న కష్టాలను ప్రస్తావిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలువురు యువకుడు, నిరంతరం ప్రజల మధ్యలో తిరుగుతూ కష్టసుఖాలు తెలుసుకుంటున్న ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్యే అయితేనే అన్ని విధాలా బాగుంటుందని, ఈసారి ఆయనను గెలిపించుకునే దాకా కష్టపడతామని రెండు వార్డుల్లో ప్రజలు



ఘంటాపథంగా చెప్పడం విశేషం. ఈ సందర్భంగా వార్డుల్లో మౌలిక వసతులు, ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు, దోపిడీ పాలన.. తదితర అంశాల గురించి నాగేశ్వరరావు అడిగి తెలుసుకున్నారు. విప్పగుంట రోడ్డులో కుంట వద్ద కల్వర్టుకు రంధ్రం ఏర్పడి నెలలు గడుస్తున్నా, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు నాగేశ్వరరావు దృష్టికి తెచ్చారు. వెంటనే కల్వర్టు పరిస్థితిని ఆయన పరిశీలించి, ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు పాలంకి ప్రసాదు, షేక్ రఫీ, వడ్డేళ్ల రవిచంద్ర, కూనం నరేంద్ర, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ సలాం,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కూలర్ బహుకరణ

అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని బొమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాటర్ కూలర్ బహుకరణ కార్యక్రమం సోమవారం జరిగింది. విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శృంగారపు నాగేశ్వరరావు 14000 విలువచేసే వాటర్ కూలర్ ను



పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వి శ్రీనివాసమూర్తికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోవి శ్రీనివాసరావు, దామా నాగేశ్వరరావు, వెంకట్రావు, హనుమంతరావు, తదితరులున్నారు.

## పెత్తందారుల ఆధీనంలో ఉన్న పేదల భూములు వారికే ఇప్పించండి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః పెత్తందారుల ఆధీనంలో ఉన్న పేదల భూములు వారికే ఇప్పించాలని మువ్వావారిపాలెం దళితులు, పేదలు సి.పి.ఎం.ఆధ్వర్యంలో సోమవారం చీమకుర్తి డిప్యూటీ తహశిల్దారు బి.సాయి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వెంకట్రావు



మాట్లాడుతూ 47 సంవత్సరాల క్రితం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న దళితులు, పేదులు 14 మందికి 1977లో గోనుగుంట రెవిన్యూలో 1089 సర్వేనంబరులో 50 సెంట్ల నుండి ఎకరా వరకు భూములు ఇచ్చింది. అప్పటి నుండి కౌలు పేరుతో ఆ భూములు సాగు చేస్తున్న పెత్తందారులును పేదలు అడిగినప్పుడు తులమో పలమో ఇస్తూ వస్తున్నారు. ఇప్పుడు ఆ కౌలుదారుడే మరొకరికి కౌలుకిచ్చి ఈ భూమి మీది కాదంటున్నాడు. కావున రెవిన్యూ అధికారులు జోక్యం చేసుకొని వారి భూములు వారికి ఇప్పించాలని సిపియం డిమాండ్ చేస్తున్నదన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి పి.వెంకట్రావు, భూమి లబ్దిదారులు బి.ప్రభాకర్, ఆర్.సుబ్బారావు, వై.శేషమ్మ, అంకమ్మరావు, లాజరు తదితరులు ఉన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : బి.ఎన్





చీమకుర్తి, మేజర్‌న్యూస్ః అప్పుల పాలైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి యువతకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి బి.ఎన్.విజయకుమార్ పేర్కొన్నారు. సోమవారం చీమకుర్తిలో పట్టణంలోని నెహ్రూనగర్‌లో చేపట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో విజయ్‌కుమార్ మాట్లాడుతూ వైసీపీ



పాలనలో అభివృద్ధి శూన్యమని, రాష్ట్రం అన్ని రంగాలల్లో ముందుకు సాగాలంటే చంద్రబాబును వచ్చే ఎన్నికలల్లో ప్రజలు అధికారంలోకి తీసుకొనిరావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన సంయుక్తంగా రాష్ట్రంలో అధికారంలోకి రావటం ఖాయమని, ఈ పార్టీల ద్వారానే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడకా స్వాములు, మన్నం ప్రసాదు, కాట్రగడ్డ రమణయ్య, మద్దినేని హరిబాబు, ఉన్నం సుబ్బారావు, యడ్లపల్లి బ్రహ్మం, గొల్లపూడి సుబ్బారావు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు అండగా ఉంటా

### - ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో హనిమిరెడ్డి

అద్దంకి, మేజర్ న్యూస్: ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని వైకాపా అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు. పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి



అమ్మవారి దేవస్థానం వద్ద ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం ఆదివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమి రెడ్డి, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి, మాజీ ఏఎంసీ చైర్మన్ వైవీ భద్రారెడ్డి, నియోజకవర్గ పరిశీ లకులు మారం వెంకారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ హనిమిరెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల వ్యాపారాలకు ఎటువంటి అడ్డంకులు



లేకుండా అండగా ఉంటానని అన్నారు. గతంలో గెలిచిన ఎమ్మెల్యే అద్దంకికి ఏం చేశాడో తెలియదు కానీ తనకు ఒక అవకాశం ఇస్తే అద్దంకిని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో అద్దంకిలో వైసీపీ జెండా ఎగరవేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరకొండ దేవస్థానం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ కోట శ్రీనివాస్ కుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ దేసు పద్మేశ్, ఉడుత సురేష్, గుంటూరు మాధవరావు, శ్రీమన్నారాయణ, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ఉన్నారు.

## ఎన్నికలకు సిద్ధం కావాలి

### - బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో హనిమిరెడ్డి

అద్దంకి, మేజర్‌న్యూస్: బూత్ కమిటీ సభ్యులందరూ ఎన్నికలకు సిద్ధం కావాలని వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. సింగరకొండ రహదారిలోని పార్టీ కార్యాలయం నందు అద్దంకి నియోజకవర్గ బూత్ కమిటీ సభ్యుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ ఎన్నికల సమయం సమీపిస్తుందని బూత్ కమిటీ సభ్యులు తమ కర్తవ్యాలను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలన్నారు.



ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, అద్దంకి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణంతోపాటు ఆయా మండలాల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ ర్యాగింగ్‌పై జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సిఐ అవగాహన



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక శామ్యూల్ జార్జ్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా స్థానిక సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, గ్రామీణ ఎస్సై వెంకటేశ్వర నాయక్ పాల్గొని విద్యార్థులకు యాంటి ర్యాగింగ్, ఇతర నేర సంబంధిత విషయాలపై విద్యార్థులకు ముందస్తు సూచనలు చేసి ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా ఏఏ శిక్షలు అమలు చేస్తారో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలపిట్ట కందుకూరు చారిత్రక నేపథ్యాన్ని వివరిస్తుంది

కందుకూరు,మేజర్‌న్యూస్: జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిషోర్ రాసిన పాలపిట్ట దీర్ఘ కావ్యం కందుకూరు నియోజకవర్గం సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, సాహిత్య, ఆధ్యాత్మిక వైభవాన్ని వివరిస్తుంది అని ప్రముఖ సాహిత్యాభిలాషి దామా వెంకటేశ్వర్లు



తెలిపారు. స్థానిక కోటారెడ్డి భవనం వద్ద పాలపిట్ట పోస్టర్ ఆవిష్కరణ చేసిన సందర్భంగా ఆయన మాట్లా డుతూ మన ప్రాంత కవులను, రచయితలను ప్రోత్సహించడం ద్వారా ప్రజలకు చారిత్రక నేపథ్యాన్ని అందించడం జరుగుతుంది కాబట్టి అందరూ ఇటువంటి సాహిత్య కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఉపాసకులు గాండ్లహరిప్రసాద్ మాట్లాడుతూ కావ్యం రాసేటప్పుడు ఏ పక్షం వహించి మాట్లాడుతున్నామన్నది కవి స్పృహ కలిగి వుండాలి అని అన్నారు. ఈ కోవలోనే ముప్పవరపు కిషోర్ రచించిన పాలపిట్ట దీర్ఘ కావ్యం ద్వారా సామాజిక కోణం ఆవిష్కరిస్తుంది అని అన్నారు. ముప్పవరపు కిషోర్ చే విరచించిన పాలపిట్ట దీర్ఘ కావ్యం శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం ఈనెల 24వ తేదీ శనివారం సాయంత్రం గం.4-30 నిమిషాలకు బాలుర ఉన్నత పాఠశాల నందు జరుగుతుంది .ఈ కార్యక్రమంలో జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ కార్యదర్శి చనమాల కోటేశ్వరరావు, బీరం సుందరరావు, కొమ్మూరి కనకారావు పాల్గొంటారు. ఈకార్యక్రమం లో సిపిఐ కార్యదర్శి బూసి.సురేష్, రిటైర్డ్ ఎ.ఈ సింగయ్య, బెజవాడ కొండయ్య, ఉప్పుటూరి మాధవరావు, కంకణాల బ్రహ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ 'స్పందన'కు 86 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనకు 86 ఫిర్యాదులు వచ్చాయి. అడిషనల్ ఎస్పీ(క్రైమ్) శ్రీధర్‌రావు, పోలీసు అధికారులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను పోలీస్ అధికారులు స్వీకరించి, వారితో మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకొని, వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని ఫిర్యాదిదారులకు భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ యం. కిషోర్ బాబు, దిశ డిఎస్పీ సిహెచ్ శ్రీనివాసరావు, ట్రాఫిక్ డిఎస్పీ వి. శ్రీనివాసరావు, ప్యానెల్ అడ్వొకేట్ బివి.శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి



పర్చూరు, మేజర్‌న్యూస్: ఈనెల 25న పర్చూరులో జరిగే ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ కార్యనిర్వాహ కార్యదర్శి తెలుగుదేశం పార్టీ షేక్ జమాలుద్దీన్,మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్, మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు షేక్ రసూల్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం, అబ్దుల్ కలాం ఆజాద్, పర్చూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టినేని రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ పర్చూరు నగర అధ్యక్షుడు అగ్ని గుండాల కృష్ణ, నాయకులు సుభాని హుస్సేన్, జానీలు సమావేశంలో పాల్గొన్నారు.

# తెలుగుదేశంతోనే రాష్ట్ర అభ్యున్నతి

**తెలుగుదేశంపార్టీలో చేరిన పూనూరు వైసీపీ వార్డ్ మెంబర్**

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**



యద్దనపూడి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. సోమవారం యద్దనపూడి మండలం పూనూరుకు చెందిన వైసీపీ 8వ వార్డు మెంబర్ పావులూరి హరిబాబు, వైసిపి నాయకులు బొల్లినేని రామసుబ్బయ్య లు తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం బిడ్డల భవిష్యత్తు కోసం తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలన్నారు. ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం గాడిలో పడాలంటే మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోయపాటి సాంబయ్య, తెలుగు రైతు నియోజకవర్గ బత్తుల రాము, తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఈదల అనిల్ , టిడిపి సీనియర్ నాయకులు ఈదల రవి, మండవ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లా ఎయిడ్స్ నివారణ విభాగం వారి ఆధ్వర్యంలో గ్రో స్వచ్ఛంద సేవా సంస్థ, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై ఒంగోలు కొత్తపట్నం సెంటర్, బాలాజీ నగర్ ఇందిరమ్మ కాలనీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధిని కరోనా అంటువ్యాధిని కళాకారులు పాటలు నాటికల ద్వారా ప్రదర్శించడం జరిగింది. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి కేవలం నాలుగు మార్గాల ద్వారా తప్ప మరే కారణం ద్వారా ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందదని కళాకారులు తమ పాటల్లో నాటికల్లో వివరించారు.

కళాబృందం నాయకుడు జయరావు, ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్‌కె పీర్ బాషా, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఓఆర్‌డబ్ల్యు రమ్యకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనకు అండగా ఉంటాం

**10వ డివిజన్‌లో 90వ రోజు జనచైతన్య యాత్ర**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వచ్చే ఎన్నికల్లో జనసేనకు అండగా ఉంటామని నగర ప్రజలు భరోసాను ఇస్తున్నారు. జన చైతన్య యాత్ర 90వ రోజు ఒంగోలులోని 10వ డివిజన్‌లో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు జనసేన నాయకులతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి మేనిఫెస్టో మమ్మల్ని బాగా ప్రభావితం చేసిందని, బడుగు బలహీన వర్గాలను ఇప్పటివరకు అందరూ ఓటు బ్యాంకు గానే చూశారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు ఓటు బ్యాంకుగా కాకుండా వారిని కూడా రాజ్యాధికారంలో భాగస్వాములు చేస్తామని చెప్పడం మమ్మల్ని బాగా ఆకర్షించాయన్నారు. పవన్ కళ్యాణ్ చెప్పిన విధానం మాకు బాగా నచ్చిందని అలాంటి నాయకుడి వెంట నడవడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని తమ పూర్తి మద్దతు జనసేన పార్టీకి ఉంటుందని నాయకులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఉంగరాల వాసు, 15వ డివిజన్ అధ్యక్షులు మర్రిపూడి ఉదయ్, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 25వ డివిజన్ ఉపాధ్యక్షులు నరేష్ చెన్ను, వీర మహిళలు అనూష, మర్రిపూడి మాధవి, జనసేన నాయకులు శనగల కిరణ్ నాయుడు, సాయి కృష్ణ, అభి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# 23న సిఎం చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు పంపిణీ

**ఒంగోలులో అర్హులందరికి ఇళ్ల పట్టాలు**

**అగ్రహారంలో ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు మేరుగ, ఆదిమూలపు, ఎమ్మెల్యే బాలినేని, కలెక్టర్ దినేష్ కుమార్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: నవరత్నాలు -పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా అర్హులైన పేదలకు ఒంగోలు నగరంలోని మల్లేశ్వర పురం, అగ్రహారం, వెంగముక్కలపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న జగనన్న టౌన్ షిప్‌లలో ఇళ్ల పట్టాల పంపిణీకి ఈ నెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి రానున్న నేపథ్యంలో అగ్రహారం వద్ద చేపడుతున్న ఏర్పాట్లను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి మేరుగు నాగార్జున, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా. ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, శాసన సభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి, కార్యక్రమం కో ఆర్డినేటర్ శాసన మండలి సభ్యులు తలశిల రఘురామ్‌లతో కలసి పరిశీలించి, అధికారులకు తగు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ ఒంగోలు శాసన సభ్యులు ఆలోచన ప్రకారం ఒంగోలు నగర పరిధిలోని అర్హులైన సుమారు 22 వేల మంది పేద ప్రజలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా చేపడుతున్న గొప్ప పట్టాల పంపిణీ కార్యక్రమమని అన్నారు. జిల్లాలోగాని, ఒంగోలు నగరంలో గాని గతంలో ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరగలేదన్నారు. పేద ప్రజలకు ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేపట్టడం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు. ఈ నెల 23వ తేదీన జరుగుతున్న పట్టాల పంపిణీ కార్యక్రమం ఒక నిదర్శనమన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఒంగోలు నియోజక వర్గ పరిధిలో శాసన సభ్యులు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా సుమారు 22 వేల మందికి ఈ నెల 23వ తేదీన చేపడుతున్న ఇళ్ల పట్టాల కార్యక్రమం రాష్ట్రంలోనే అతిపెద్ద కార్యక్రమమని అన్నారు. ఇది ఒక చరిత్ర అని, గతంలో జిల్లాలోగాని, ఒంగోలు నగరంలోగాని ఇంత పెద్ద కార్యక్రమం జరగలేదన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతం అర్బన్ డెవెలప్మెంట్ టౌన్‌గా ఏర్పాటు చేయడంతో పాటు అన్నీ మౌలిక సదుపాయాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని సుమారు 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయడంతో పాటు, సుమారు 10లక్షల ఇల్లు నిర్మించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ నవరత్నాలు, పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు కింద ఒంగోలులోని అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ నిమిత్తం మల్లేశ్వర పురం అగ్రహారం, వెంగముక్కలపాలెం గ్రామాల్లో సుమారు 536 ఎకరాలు భూసేకరణ చేపట్టి సుమారు 22 వేల మందికి ఈ నెల 23వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ పట్టాల పంపిణీ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా చేపట్టడంతో పాటు నగరంలోని 70 సచివాలయాల పరిధిలో కన్వేయన్స్ డీడ్ ప్రక్రియ జరుగుచున్నదన్నారు. ఈ ప్రక్రియ త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ విశ్వేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ, పాముల కులస్తులకు స్మశాన భూమిని కేటాయించాలి

**– కలెక్టర్‌కు నీలం, అంజయ్య వినతి –**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వందల ఏళ్ల నుండి స్మశాన భూమి లేని నిరుపేద తాళ్లూరు ఎస్టీ, పాముల కులస్తులకు స్మశాన భూమి కేటాయించాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. తాళ్లూరు మండలంలోని తాళ్లూరు గ్రామంలో ఊరి చివర ఒంగోలు రూట్‌లో నివాసం ఉంటున్నటువంటి సుమారు 30 కుటుంబాలు 120 మంది జనాభా కలిగిన ఎస్టీ, బీసీ పాముల కులస్తులు కలసి ఒకే చోట వందలఏండ్లనుండి తమకు సొంత స్మశాన భూమి లేక ఎన్నో కష్టాలు పడుతున్నామన్నారు. స్వతంత్రం వచ్చి 75 ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటికీ ఏ ప్రభుత్వము, ఏ పార్టీ రాజకీయ నాయకులు వీరికి స్మశాన స్థలం కేటాయించలేదన్నారు. ఈ విషయమై కలెక్టర్‌ను కలిసి మాట్లాడతానని మీ సమస్య పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని దారా వారితో మాట్లాడినారు. ఈ విషయమై 19/02/24 సోమవారం దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్యలు జిల్లా కలెక్టర్‌ను కలిసి జీవో ఎంఎస్ నెంబర్ 1235 రెవెన్యూ ప్రకారం తాళ్లూరు నిరుపేద ఎస్టీ, పాముల కులస్తులకు వెంటనే స్మశాన స్థలం కొనుగోలు చేసికాని లేదా గవర్నమెంట్ స్థలం గుర్తించి వారికి కేటాయించాలని కలెక్టర్ దినేష్ కుమార్‌ని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య వినతిపత్రం అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో దారా అంజయ్యతో పాటు పాముల కులస్తుల నాయకులు కుంటి వెంకటేశు, యేసు, సామెలు, చిలకమ్మ మోహన్ తదితరులున్నారు.

# ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం

**- ప్రజలు జగన్‌కు ఇచ్చిన ఒక ఛాన్స్ రాజకీయంగా చివరి ఛాన్స్**

**- మీడియా సమావేశంలో ఉగ్ర నరసింహారెడ్డి**



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని తమ జీవితాలు నాశనం చేసిన ఫ్యాన్ రెక్కలు విరగగొట్టడానికి జనం కసితో ఉన్నారని కనిగిరి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు తో కలిసి సోమవారం సాయంత్రం పట్టణంలోని శేష మహల్ కాంప్లెక్స్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఒక్కసారి వైసీపీకి ఓటు వేసి నష్టపోయామని ఓటు వేసిన ఫ్యాన్ రెక్కలు డిలీట్ విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారన్నారు. ఎవరిది అభివృద్ధి పాలనో ఎవరిది విధ్వాంస పాలనో ప్రజలకు తెలుసన్నారు. బూటక ప్రసంగాలు కాకుండా దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలి అన్నారు. నాటి ఎన్నికలలో ప్రజలు జగన్మోహన్ రెడ్డికి ఒక ఛాన్స్ ఇచ్చారని ఆ చాన్స్ చివరి చాన్స్‌గా మిగిలిపోతుంది అన్నారు. వైసిపి ఐదేళ్లలో ఎటుచూసిన విధ్వాంసం తప్ప అభివృద్ధి లేదు అన్నారు. దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా మారిన జగన్మోహన్ రెడ్డి పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఆర్టీసీ, పాఠశాల విద్యార్థుల బస్సు లను బలవంతంగా లాక్కొని రాప్తాడు సీఎం సభకు తరలించారన్నారు. సభ నిజంగా సక్సెస్ అయి ఉంటే విధి నిర్వహణలో భాగంగా ముఖ్యమంత్రి సభలో ఫోటోలు తీస్తున్న ఫోటోగ్రాఫర్‌పై దాడి చేయడం ఇది పిరికిపంద చర్య అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మీడియా సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, షేక్ గౌస్ బాషా, మన్నం రమణయ్య, పువ్వాడి రామారావు, పందిటి హరీష్, కొంజేటి సుభాషిని, డివి మనోహర్, డోలా శేషాద్రి, తడికమల్ల సుబ్బారావు, కావేటి సుబ్బయ్య, పిష్ రంతుల్లా, గుత్తి మహేష్, దేవరపు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలలో జగనన్నను ఆదరించండి



టంగుటూరు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్ అన్నను ఆదరించి మళ్లీ గెలిపించి ముఖ్యమంత్రిని చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణా భివృద్ధి శాఖ మంత్రి, కొండేపి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని సూరారెడ్డిపాలెం గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన పల్లె పల్లెకు మన సురేష్ అన్న అనే కార్యక్రమంలో ఆయన పాల్గొని సూరారెడ్డిపాలెంలోని దళితవాడలో ప్రతి గడపకు తిరిగి గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలోని అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ద్వారా వారి ఖాతాలో నిధులు జమ చేశారని తెలిపారు. నవరత్నాలు పేరుతో అందించి బడుగు బలహీన దళిత మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం ఎనలేని కురిసేసారని కొనియాడారు. సంక్షేమం పథకాలు మరలా కొనసాగాలంటే జగనన్నను సీఎంగా చేసుకోవాలని మంత్రి సురేష్ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పి.కోటేశ్వరమ్మ, మండల వైకాపా అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, వైకాపా నాయకులు హనుమారెడ్డి, నగర కోటి, నర్రా శ్రీను, తక్కెళ్ళ పాటి సుధాకర్, మెతాళ్ల బాబురావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని జగన్ మోహన్ నాశనం చేసాడని గోళ్లపాటి అమోస్ అన్నారు.ప్రతి పల్లెకు టీడీపీ ప్రజయాత్రలో భాగంగా, దర్శి మండలం, బోట్లపాలెంలో గొల్లపాటి ఆమోసు అధ్యకత నా దళిత వాడలో జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ మాట్లాడుతూ, ఎస్.సి.లకు, టీడీపీ హయాంలో ఇన్నోవా కార్‌లు ఇస్తే వైసీపీ ప్రభుత్వం కనీసం ఏ ఒక్క పథకం కూడా పెట్ట లేదు అన్నారు.యువత కు ఉద్యో



గాలు లేకుండా, యువత బజార్‌న పడుతున్నారు అని, రాష్టం అంత గంజాయి మాఫియాగా జగన్మోహన్ రెడ్డి చేశారు. అన్నారు. ఎన్నో ఉద్యోగాలు ఖాళీ ఉన్నప్పుటికి, వాటిని భర్తీ చేయాలి అని ఆలా చేయడం లేదు అన్నారు. రాష్టాన్నికి పరిశ్రమలు రాకుండా, ఉన్నా వాటిని చెడగొట్టరు అని అన్నారు. రాష్ట్రం కోసం, భావి తరాల భవిష్యత్ కోసం టీడీపీని గెలిపించలి అని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆమోసు, ఎర్మియా, కొర్నెపటి సుబ్బులు, బాలయ్య, ఆనందరావు, కోటయ్య, పోటు శ్రీను, పాల్గొన్నారు.

## తాగు నీటికి ఇబ్బంది లేకుండా చూడాలి



దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని ప్రజలకు తాగు నీటి సమస్య రాకుండా చూడాలని, రానున్న వేసవి దృష్ట్యా మందస్తూ చర్యలు తీసుకోవాలి అని అధికారులను చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఆదేశించారు. మున్సిపల్ సర్వ సభ్య సమావేశం చైర్మన్ పిచ్చయ్య అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మున్సిపాటిని అభివృద్ధి పదంలో నడిపేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో నగర పంచాయతీలో అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో కమీషనర్ మహేష్, డిఈ రహీం, వైస్ చైర్మన్లు స్టీవెన్, కోటయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సియం రిలీఫ్ ఫండ్ చెక్‌లను అందచేసిన బూచేపల్లి

దర్శి, మేజర్‌న్యూస్: ముండ్లమూరు మండలంలోని శంకరాపురం గ్రామానికి చెందిన అల్లూరి హరిబాబుకు 1.60లక్షలు రూపాయలు, తాళ్లూరు మండలంలోని మొల్కపురం గ్రామానికి చెందిన 1.20లక్షలు రూపాయలు చెక్కును నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అందచేశారు. ఉమామహేశ్వర పురం గ్రామానికి చెందిన నల్లదిమ్మె మహాలక్ష్మికి మూడు లక్షలు రూపాయలు చెక్కును శివ ప్రసాద్ రెడ్డి అందచేశారు.



## గంటా రమణయ్య చూపు కాంగ్రెస్ వైపు

**- వైసీపీ వీడి హస్తం గూటికి చేరనున్న**

**- త్వరలో నిర్ణయం తీసుకుంటానన్న గంటా రమణయ్య**

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చట్టమడుగు గ్రామానికి చెందిన వైకాపా మండల నాయకులు ప్రముఖ రియల్టర్ గంటా రమణయ్య హస్తం గూటికి చేరనున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల నాయకత్వంలో వైసీపీ వీడీ కాంగ్రెస్ లో చేరాలని పెద్దలతో సంప్రదింపులు చేసుకున్నారని జోరుగా ప్రచారం సాగుతుంది. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత అనుచరుడుగా ఉన్నటువంటి గంటా రమణయ్య నాటి శాసనసభ ఎన్నికలలో వైసీపీవిజయానికి ఎంతో గాను కృషి చేశారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ గెలుపునకు అత్యంత క్రియాశీలక పాత్ర



పోషించారు. ఎన్నికల దృష్టిలో పెట్టుకొని వైకాపా అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యేని కాకుండా జడ్పీటిసి సభ్యులు దద్దాల నారాయణ యాదవ్ కు వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ తరుణంలో ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించి ఉన్నారు. ఇంతలోనే కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటానని ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని సన్నిహితులతో తెలియజేశారు. త్వరలో హస్తం గూటికి చేరే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ విషయంపై గంటా రమణయ్యను నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ ఫోన్లో సంప్రదించగా త్వరలో ఓ నిర్ణయం తీసుకుంటానని వ్యాఖ్యానించారు.

## ఘనంగా కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవం

దర్శి, మేజర్‌న్యూస్: కొత్తపల్లిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ వార్షికోత్సవం పాఠశాల హెచ్‌యం ఎస్.కిరణ్ కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిలుగా గ్రామ సర్పంచ్ బట్టు రామారావు, యంపిటిసి సభ్యులు ఐ.సుబ్బారెడ్డి, పాఠశాల ఎస్.యం.సి చైర్మన్ ఐ.వెంకటేశ్వర రెడ్డి, గ్రామ పెద్దలు కొండవీటి వెంకట నారాయణ, మాజీ



హెచ్‌యం ఎ.ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ బి.రామారావు మాట్లాడుచూ 10 వ తరగతి విద్యార్థులు కష్ట పడి చదివి మంచి మార్కులు సాధించాలని, ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను అందరూ వినియోగించు కోవాలని తెలిపారు. ఎస్.యం.సి చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడు చూ విద్యార్థులు అందరూ పాఠశాలకు రెగ్యులర్‌గా రావాలని, బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. పాఠశాల డోనార్ కె.వి. నారాయణ మాట్లాడుచూ పాఠశాల అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. అనంత రం పాఠశాలకు రూ.15వేలు ఖర్చుతో మైక్‌ను విరాళంగా ఇచ్చిన ఎస్‌యంసి చైర్మన్ వెంకటేశ్వర రెడ్డిని, బూచేపల్లి ఆర్థిక సహాయంతో, జడ్‌పి నిధులు ద్వారా 7 లక్షలతో పాఠశాలకు ఆడిటోరియం, సైకిల్ స్టాండ్‌ను నిర్మించిన గ్రామ సర్పంచ్ రామారావును, గ్రామ పెద్దలు నారాయణ గని పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణారావు, జనార్ధన్ రెడ్డి, తిరుపతి రావు, ఇమ్మానుయేలు, కోటేశ్వరరావు, రంగయ్య, రెడ్డి నాయక్, మాలకొండయ్య, సీతా మహాలక్ష్మి, నాగమణి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నమ్ముకున్న వాళ్ళ కోసం ఎక్కడికైనా వస్తాం

**- చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం**

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని బల్లికురవ గ్రామంలో చీరాల శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణ మూర్తి పర్యటించారు. ఈ మధ్య గొట్టిపాటి లక్ష్మయ్య భార్య అనురాధ అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం చీరాల శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణ మూర్తి వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళు లర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం గొట్టిపాటి లక్ష్మయ్య తో కొంత సేపు మాట మంచి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బలరాం అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పేదలను లక్షాధికారులు చేయడమే జగనన్న లక్ష్యం

దొనకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని పేద ప్రజలను లక్ష అధికారులు చేయడమే జగనన్న లక్ష్యం అని దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు సోమవారం దొనకొండలో మన ఊరికి మన శివన్న కార్యక్రమంలో భాగంగా దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు వారికి మండలంలోని నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు



అందించి ప్రజల ఆదరాభి మానాలు పొందడం సీఎం జగన్మోహన్ రెడ్డికే సాధ్యమైంది అన్నారు. ఇంటింటికి వెళ్లి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని దర్శి నియోజకవర్గంలో శివప్రసాద్ రెడ్డిని ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూ వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కరపత్రాలను పంచారు. రాష్ట్రంలో జగనన్నపై ప్రజలు చూపిస్తున్న ఆప్యాయతలు చూస్తుంటే రానున్న ఎన్నికల్లో 175కి 175 సీట్లు వైఎస్ఆర్సిపి కైవసం చేసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ దద్దాల పరిచయవేదిక విజయవంతం చేయండి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఈ నెల 21వ తేదీ బుధవారం ఉదయం కనిగిరి పట్టణంలోని పవిత్ర కన్వెన్షన్ హాలు నందు జరుగు నియోజకవర్గ వైసీపి ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలానికి చెందిన నియోజకవర్గ వైసీపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త, అయ్యలూరివారిపల్లె సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి వైసీపి శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం ఒక ప్రకటనలో నారాయణరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు చెందిన నారాయణయాదవ్‌ను గుర్తించి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైసీపి అధిష్ఠానం నియోజకవర్గ ఇంచార్జిగా నియమించినట్లు బుధవారం నియోజకవర్గ స్థాయిలో జరిగే దద్దాల పరిచయ కార్యక్రమానికి పలువురు రాష్ట్ర, జిల్లా అతిరథ మహారథులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు హాజరవుతున్నట్లు మండలంలోని వైసీపి ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొనాలని ముత్యాల నారాయణరెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు.

## 22న ఉయ్యాలవాడ వర్ధంతి సభకు సిఐ ప్రసాద్, ఆర్‌డి రామకృష్ణకి ఆహ్వానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి భారత జాతికోసం అమరత్వం చెందిన రోజు ఈ నెల 22న విట్టా సబ్బరత్నం కళ్యాణమండపం కిషోర్ చిన్నపిల్లల ఆసుపత్రి పక్కన కనివిని ఎరుగని రీతిలో గురువారం మధ్యాహ్నం 3,00 నుండి వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు సిఐ దాసరి ప్రసాద్, గిద్దలూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్‌డి రామ కృష్ణని ఆఫీసులో కలిసి పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆర్‌డి రామకృష్ణ, సిఐ ప్రసాద్ మాట్లాడు తూ కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. ఈ కార్యక్రమ ంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కమిటీ సభ్యులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి, సంఘసేవకులు వడ్డే వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

## 468 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్ మేజర్ న్యూస్ నందమూరి తారకరా మారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలు పు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 468 వ రోజున పంగులూరి రామయ్య 4వ వర్ధంతి సంధర్భంగా (జమ్ములపాలెం) వారి కుమారుడు హరిప్రసాద్, లలిత సహకారం తో ఈ రోజు దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేశారు.

## మహిళ మృతి

చెరుకుపల్లి, మేజర్ న్యూస్: రోడ్డు దాటుతున్న మహిళను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన సోమవారం చెరుకుపల్లిలో జరి గింది. చెరుకుపల్లి కస్తూరివారి పేటకు చెందిన తాళ్లపల్లి సుశీల (57) చెరుకుపల్లి అంబేద్కర్ సెంటర్లో రోడ్డు దాటుతుండగా రేపల్లె నుండి గుంటూరు వెళుతున్న ఆర్టీసీ బస్సు సుశీల కాళ్లపై నుండి వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన స్థానికులు గుళ్ళపల్లి లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ ఆసు పత్రికి తరలించినట్లు చెరుకుపల్లి ఎస్సై సురేష్ తెలిపారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సాంకేతిక విద్యపై అవగాహన కల్పించి విద్యార్థులు ఉన్నత స్థాయిలో అన్ని రంగాల్లో రాణించడానికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, యంపిటిసి మన్నేపల్లి వెంకటసుబ్బమ్మ పెద్దన్న అన్నారు. సోమవారం సి.ఎస్.పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న 80మంది విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన బైజుస్ ట్యాబులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యతోనే సమా జం అభివృద్ధి చెందుతుందని భావించి ప్రభుత్వాలు విద్యా రంగానికి అధిక నిధులు మంజూరు చేస్తున్నట్లు అందులో భాగంగా రాష్ట్రప్రభుత్వం నాడు-నేడు పథకం కింద పాఠశాలలను ఆధునీకరించి విద్యార్థులకు పాఠశాలకు అవసరమైన మౌలికవసతులు కల్పిస్తున్నట్లు అదేవిధంగా విద్యార్థుల సంక్షేమానికి విద్యాకానుక, జగనన్న గోరుముద్ద పోషకాహారం, అమ్మఒడి తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నట్లు విద్యార్థులు కష్టపడి చదువుకుని అన్ని రంగాల్లో రాణించి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లి దండ్రులకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మేకల శ్రీనివాసులుయాదవ్, యం పిటిసి యం.వెంకటసుబ్బమ్మ, పెద్దన్న, ప్రదానోపాధ్యా యు రాలు షేక్ ఖాదరున్నిసా బేగం, వైసీపి యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య, స్థానికులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముసలయ్య భౌతికకాయానికి బిఎన్ ఘన నివాళి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మం డల పరిధిలోని సంతనూతలపాడు గ్రామం అంబేద్కర్ కాలనిలో నిన్న రోడ్డు యాక్సిడెంట్‌లో మరణించిన మార్పుడి జనార్దన్ తండ్రి మార్పుడి ముసలయ్య భౌతికాయనికి సంతనూతలపాడు నియో జకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి.ఎన్.విజయ్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర టీడీపీ సెక్రట రీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు గారు, బాపట్ల పార్లమెంట్ ఎస్సి సెక్రటరీ రంప తోటి అంకారావు, బాపట్ల పార్లమెంట్ సెక్రటరీ తన్నీరు శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్య క్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మం డల ఎస్సి సెల్ అధ్యక్షులు కంకణాల గోపి, కుంచాల ఆంజనేయులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు నివాళ్ళుర్పించారు.

## తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాత ఏడుకొండలు



రేపల్లె, చెరుకుపల్లి,మార్టూరు, మేజర్‌న్యూస్: తెలు గుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాతా ఏడుకొండలు నియమి తులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. పార్లమెంట్ పరిధిలోని రేపల్లె నియోజకవర్గం కు చెందిన తాత ఏడుకొం డలు తెలుగుదేశం పార్టీలో కీలక భూమిక పోషిస్తున్నారు. రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ సిఫారసు మేరకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు. రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు తెలిపారు ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అత్యున్నత పదవిని అందించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ తనకిచ్చిన బాధ్యతను శక్తి వంచన లేకుండా నెరవేరుస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరంకృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా బాపట్ల పార్లమెంటు పరిధిలో ప్రతి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి తన వంతు తాను కృషి చేస్తానని చెప్పారు. ఈ పదవి రావడానికి సిఫారసు చేసిన రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## గురుకుల పాఠశాల దగ్గర సెల్ఫీ విత్ బి.ఎన్.విజయ్ కుమార్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: 13 కోట్లతో 2014-2019 మధ్య కాలంలో సంతనూతలపాడు గ్రామంలో తెలుగదేశం పార్టీ హయాంలో బి.ఎన్. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల నిర్మించారు. సోమవారం గురుకుల పాఠశాల దగ్గర విత్ బి.ఎన్.విజయ్ కుమార్ సెల్ఫీ దిగారు.

## నారాయణస్వామి దేవస్థానం నూతన ఇఓగా నరసింహారావు బాధ్యతలు స్వీకరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నూతన ఇఓగా యం.నరసింహంబాబు సోమవారం భాద్యతలు చేపట్టారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు పల్నాడుజిల్లా అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఇఓగా పనిచెయుచున్న నరసింహంబాబును నారాయణస్వామి దేవ స్థానం కార్యనిర్వహణాధికారిగా బదిలీ చేయడంతో సోమ వారం దేవస్థానం నందు శ్రీస్వామివారికి ప్రత్యేకపూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి అనంతరం కార్యాలయంలో ఇప్ప టివరకు ఇఓగా విధులు నిర్వహిస్తున్న జి.రమణారెడ్డి నుండి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం సిబ్బం ది నూతన ఇఓ నరసింహంబాబుకు అభినందన శుభాకాం క్షలు తెలిపారు. అదేవిధంగా దేవస్థానం ఆదివారం ఆదా యం 1,15,192 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. వీటి లో పూజాటికెట్ల విక్రయంద్వారా 56,280 లడ్డూప్రసాదం అమ్మకంద్వారా 28,360 శాశ్వత అన్నదాన పథకానికి 30,552 రూపాయలు వచ్చినట్లు శాశ్వత అన్నదాన పథకానికి కడపజిల్లా పోరుమామిళ్ల వాస్తవ్యులు ముచ్చర సురేష్ సర స్వతి దంపతులు 13,000 రూపాయలు ఇచ్చినట్లు ఇఓ తెలి పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## చేపల వేటకు లైసెన్సులు మంజూరు చేయాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: యానాదుల చేపల వేట కు లైసెన్సులు మంజూరు చేయాలని యానాది సంఘాల మహా కూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి అన్నారు. విజయవాడలోని రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యానాదుల సంఘం మహాకూటమి ప్రతినిధి ఏకసిరి నరసింహారావు మాట్లాడుతూ నాగరాజు కాలువ ,తుంగభద్ర, యేటి కాలువలను ఎంచుకొని గత 4 తరాలుగా చేపలు పట్టుకుని జీవనం కొనసాగిస్తున్నా మన్నారు.మొత్తం 300 మంది ప్రధాన వృత్తిగా జీవిస్తుండగా 118 మందికి సభ్యత్వం ఉందన్నారు. మిగిలిన 182 మందికి లైసెన్సులు మంజూరు చేయాలని కోరినట్లు వినతిపత్రం అందజేశామన్నారు.ఈ కార్యక్రమం లో యానాది కూటమి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఆకుకూరలు కూరగాయలు అమ్మకాలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయంతో ఎటువంటి రసాయన ఎరు వులు పురుగుమందులు వాడకుండా సేంద్రి య ఎరువులు ఎరువులతో పండించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యంగా జీవిం చొచ్చనిటి సౌజన్య తెలిపారు. పిట్టలవాని పాలెం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణ బయట ప్రకృతి వ్యవసాయం సిబ్బంది సేంద్రియ ఎరు వులతో పండించిన కూరగాయలను ప్రజలు కొనుగోలు చేసుకునేందుకు ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రకృతి వ్యవసాయ సాగు కూర గాయలు అమ్మకాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి సి.గాంధీ, సుబ్బారెడ్డి, సౌజన్య,ఐ సి ఆర్ పి లుసౌజన్య ఇంచార్జెస్ లో కస్తూరి. కుసుమ వెంకటరెడ్డి పుష్కాం తమ్మ , యామని, కృపావతి, ఏసేబు, కొం డలు , శివరామకృష్ణ పాల్గొన్నారు.

## గ్రామాలను సందర్శిస్తున్న ఎస్సై

పొదిలి, మెజర్ న్యూస్ : మండలంలోని రాజుపాలెం గ్రామంలో రాబోయే ఎలక్షన్స్ సందర్భంగా సోమవారం యస్సై కోటయ్య సందర్శించారు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందుగానే గ్రామస్తులకు అవగాహనా కల్పించారు .గ్రామంలోని ప్రజలందరూ ఐకమత్యంగా కలిసిమెలిసి ఉండాలని అయన



సూచించారు ఏవైనా గ్రామంలో సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురండని గ్రామస్తులకు యస్సై తెలిపారు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని గ్రామస్తులకు యస్సై కోటయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఈకేవైసీకి ఈనెల 21 తుది గడువు

దొనకొండ, మేజర్‌న్యూస్: పీఎం కిసాన్ కింద లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్క రైతు ఈనెల 21వ తేదీ లోపు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు మండలంలో కొందరు రైతులు ఇంకా వయసు చేయించుకోలేదని త్వరగా చేయించుకోవాలన్నారు అలా చేయించుకుని ఎడల కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పిఎం కిసాన్ నిధులు నిలిపివేయబడతాయని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలోని వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని తెలిపారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని భారతీయ జనతా పార్టీ ఆఫీస్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ తరపున అసెంబ్లీ కన్వీనర్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార



ప్రతినిధి డాక్టర్ జేవినారాయణ, గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్, ముప్పూరి శ్రీనివాసులు, బిజెపి కార్యకర్తలు మొదలైన వారు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి బూచేపల్లి విరాళం

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని చందవరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి లక్ష రూపాయలు విరాళాన్ని అందించారు. ఈ నగదును దొనకొండ మండల ఇన్చార్జి కాపరమణారెడ్డి చేతుల మీదుగా సోమవారం అందించారు.



## అంతా మా ఇష్టం...

### - పేట్రేగి పోతున్న 'మట్టి మాఫియా'

కంభం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంభంలో మట్టి మాఫియా రెచ్చిపోయింది. కంభం పట్టణం సమీపంలోని లింగారెడ్డి కాలేజీ వెనక బాగాన కొండను మట్టి మాఫియా జెసిబితో తవ్వకాలు చేపట్టింది. అంతేకాకుండా నాగులవరం, సైదాపురం గ్రామ సమీపంలో ఉన్నా కొండలను సైతం వదలకుండా మట్టి మాఫియా జెసిపి ద్వారా తవ్వకాలు జరిపి లారీ, ట్రాక్టర్లతో మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఆదివారం కావడంతో పగలు రాత్రి అనే తేడా లేకుండా విచ్చలవిడిగా మట్టిని తవ్వి తరలిస్తున్నారు. అధికారులు ఎవరు అందుబాటులో ఉండారని గ్రహించిన మట్టి మాఫియా మరింత రెచ్చిపోయింది. శనివారం రాత్రి నుంచి నిర్విరామంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. అంతేకాకుండా ప్రభుత్వ స్థలాలలో మట్టి తవ్వకాలు చేపట్టడమే





కాకుండా ఆ స్థలాలను చదును చేసి కొండను సైతం కబ్జాలకు పాల్పడుతున్నారు. దీంతో స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మట్టి మాఫియాపై తీవ్రంగా మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఈ మండలంలో 8 మందికి 12 లక్షల పదకొండు వేలు చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. ఈ మండలంలో జరుగుమల్లిలో ఇద్దరికీ ఎడ్లూరుపాడులో ముగ్గురికి దావగూడూరు ఒకరికి రామచంద్రాపురంలో ఒకరికి పచ్చవలో ఒకరికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరై వారికి మంత్రిచే చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదల కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని మరోసారి గుర్తు చేశారు. 2019లో వైసిపి అధికారం వచ్చిన తర్వాత ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలు ఒక్కసారి ఆలోచించి మళ్లీ జగన్మోహన్ రెడ్డికి సీఎం చేయుటకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా తెలిపారు. గత ప్రభుత్వంలో పరిపాలన ఒక సంక్షేమ పథకాలు ప్రజలు చేరవేరాలంటే జన్మభూమి కమిటీలు పేర్లు పెట్టి ఆ పథకాలు పచ్చ చొక్కాలికే పరిమితమయ్యాయని ఈ సందర్భంగా కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు కానీ ఈ ప్రభుత్వం పార్టీలకు సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అయితే ఎన్నిక సమయాలు ఇచ్చిన వాగ్దానాలను ఒక క్రమ పద్ధతిలో నెరవేర్చుకుంటూ ఇచ్చిన మాటను మాట తప్పకుండా పరిపాలన సాగించి ప్రజల కోసం పేదరిక నిర్మూల కోసం ఈ



ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్రలో అప్పట్లో ఇల్లు లేక స్థలాలు లేక వారిని పాదయాత్రలో గుర్తించి వైసిపి అధికారం రాగానే ఉచితంగా అర్హులైన పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి ఒకటిన్నర సెంటు స్థలం ఉచితంగా ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వాన్ని దక్కిందన్నారు అంతటితో ఆగకుండా ప్రభుత్వం 180000 రూపాయలతో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు కావున ఇటువంటి ముఖ్యమంత్రి పేద ప్రజల కోసం పగలు రాత్రి తేడా లేకుండా పనిచేస్తున్న మన ముఖ్యమంత్రిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య, గ్రామ వైసిపి నాయకులు డి.అనిల్ కుమార్ రెడ్డి, సర్పంచ్ కె.పున్నారావు, సిహెచ్ సురేష్, పావులూరి రవి, పావులూరి రామారావు, దావ గూడూరు సర్పంచ్ రామ్మూర్తి పాల్గొన్నారు.

## పేస్ విద్యార్థులకు పూర్వ విద్యార్థి దిశానిర్దేశం

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రస్తుతం తృతీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల పూర్వ విద్యార్థి దిశానిర్దేశం చేశారు. కళాశాలలో ఇస్తున్న శిక్షణను వినియోగించుకుని మంచి ఉద్యోగ అవకాశాలను సాధించాలని ఆకాంక్షించారు. 2016-20 విద్యా సంవత్సరంలో బిటెక్ పూర్తి చేసి కార్లాన్ అను ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ నందు సాఫ్ట్ వేర్ ఇంజనీర్-3గా ఉద్యోగం చేస్తున్న కళాశాల పూర్వ విద్యార్థి ఎస్కె సాజిద్‌బాషా, విద్యార్థులు ప్రస్తుతం ఐటి రంగం ఎన్నో ఒడుదుడుకుడు ఎదుర్కొంటుందని ఇటువంటి సమయంలో ఉద్యోగం సంపాదించడం చాలా కష్టతరమైనదని పేర్కొన్నారు. ఇటువంటి కఠినమైన పరిస్థితిలోను ఐటి రంగంలో మనం నిలబడాలంటే మరిన్ని నైపుణ్యాలను, సాంకేతికతలను నేర్చుకోవల్సిన అవసరం ఉందని, తద్వారా విజయం సాధించడం పెద్ద కష్టమైనది ఏమి కాదని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కె.కరస్పాండెంట్ డా.మద్దిశెట్టి శ్రీధర్, ప్రధానాచార్యులు డా.జివికె మూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఎస్.గిరిబాబు, డీన్ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ రూప, అధ్యాపకులు డా.పఠాన్ హుస్సేన్ బాషా, డి.జనార్ధన్ రెడ్డి, కోఆర్డినేటర్ ఎ.మౌనిక పాల్గొని సాజిద్ బాషాను అభినందించారు.

## జంకేను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్

కొనకనమిట్ల, మెజర్ న్యూస్ : ఏపీఐఐసీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కాపురం మాజీ



శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డిని సోమవారం తాడేపల్లిలో కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు మండలంలోని ఉమ్మడి వెలిగండ్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ పాతకోట వెంకట రెడ్డి ఇంకా మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని సర్పంచ్ పాతకోట వెంకట రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మునగపాడు సర్పంచ్ పార్లపల్లి నభి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన సంజీవ్

కొనకనమిట్ల, మెజర్ న్యూస్ :తెలంగాణ రెవిన్యూ మరియు హౌసింగ్, పబ్లిక్ రిలేషన్ మంత్రి పొంగులేటి శ్రీనివాసులురెడ్డినీ తిరుమలలో సోమవారం మర్యాదపూర్వకంగా వైసిపి జిల్లా విద్యార్థి ఉపాధ్యక్షులు సంజీవ్ రెడ్డి కలిసారు ఈ కార్యక్రమంలో సాయి తదితరులు పాల్గొన్నారు



## నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు

పొదిలి, మేజర్‌న్యూస్ : అనంతపురం రాప్తాడు ముఖ్యమంత్రి సభలో జర్నలిస్టు కృష్ణ పై జరిగిన దాడికి నిరసనగా సోమవారం తహసిల్దార్ మహమ్మద్ జియా కు వినతి పత్రం అందించి అనంతరం పొదిలి పెద్ద



బస్టాండ్ సెంటర్లో జర్నలి స్టులు రాస్తారోకో ధర్నా చేసారు కాసేపు ట్రాఫిక్ అంతరాయము కలిగింది తరువాత ర్యాలీగా పొదిలి పోలీస్ స్టేషన్ కు వెళ్లి దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని పోలీస్ స్టేషన్ లో ఏ యస్సై వెంకటేశ్వర్లు రెడ్డికి వినతిపత్రం అందజేశారు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు జర్నలిస్ట్ పై దాడిని ఖండిస్తూ దోషులను వెంటనే శిక్షించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టామని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరెడ్డి, శివాజీ, శ్రీనివాసులు, వెంకటేశ్వరరెడ్డి, అహమద్,హాసన్ వలి, రామకోటిరెడ్డి,వేణు, భానుచందర్, విశ్వనాథం,మాదర్ వలి,ప్రశాంత్, శ్రీధర్ రెడ్డి,రాయల్,సుబ్బారావు, మందగిరి, కిషోర్ తదితరులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు

## రాక్ వెల్ పబ్లిక్ స్కూల్ కు అరుదైన గౌరవం

మార్కాపురం, మేజర్ న్యూస్: నాణ్యత విద్యా ప్రమాణాలను పెంపొందించడంతోపాటు మరోవైపు విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తూ అందరి ప్రశంసలు పొందుతున్న రాక్ వెల్ పబ్లిక్ స్కూల్ కు సి.బి.ఎస్.ఇ అఫ్లియేషన్ అరుదైన గౌరవం



లభించింది. రాక్ వెల్ స్కూలుకు అరుదైన గౌరవం లభించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తపరిచారు.

## ఒక్కసారి ఆలోచించండి తెలుగుదేశం పార్టీని గెలిపించండి

బాపట్ల , మెజర్ న్యూస్ : జాతీయ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సంయుక్తంగా ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట, జనసేన టిడిపి జనబాట కార్యక్రమం బాపట్ల మండలం,అడవి పంచాయతీ కొత్త ఓడరేవు మరియు రామచంద్రాపురం, పాండురంగాపురం గ్రామాలలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి



టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టోలి ను మహిళామణులకు వివరించారు.అనంతరం తన గురించి వివరించే పుస్తకం మరియు చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ సంధర్భంగా లినరేంద్ర వర్మలి గారు మాట్లాడుతూ ..ఒక్కసారి ఆలోచించండి తెలుగుదేశం పార్టీని గెలిపించండి.బాపట్లను అభివృద్ధి చేసి చూపిస్తా న్నారు.

## మాజీ వార్డు మెంబర్లకు సన్మానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం కార్యాలయంలో కర్లపాలెం పంచాయతీ లోని ముస్లిం మాజీ వార్డు మెంబర్లకు సన్మానం చేసినట్లు ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.సయ్యద్ జిక్రియ ,షేక్ నజీర్ ,షేక్ సలీం ,షేక్ బాబావలి ,షేక్ కరీమూన్,షేక్ ఖమ్మురున్నిసా ,పఠాన్ మాలీన్ బి ,షేక్ ప్యారీమున్,పఠాన్ అజీంఖాన్ ,షేక్ నబీ మరియు రైటైడ్ ఉద్యోగి పఠాన్ కరిముల్లా ఖాన్ లను శాలువాలు ,స్వీట్స్ ,పులదండలతో సన్మానించడం జరిగింది.వారి సేవలను గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ భాష కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ బాజి ,హైదరాబాద్ వలి,పిట్ల వసంతరెడ్డి ,సయ్యద్ రఫీ ,షేక్ జానీ భాష ,షేక్ హాబిబ్,షేక్ జిలానీ ,షేక్ రియాజ్,పఠాన్ కరిముల్లా ,ఉప్పలపాటి వెంకటేశ్వర రాజు తదతరులు పాల్గొన్నారు.

## 250 మంది అర్జీదారులకు మంచినీరు, అల్పాహారం



బాపట్ల,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టరేట్ నందు రెడ్ క్రాస్ స్పందన అర్జీదా రులకు అల్పాహారం అందించే సేవలకు, రథం బజార్ మోడరన్ పాన్ షాప్ నిర్వాహకులు తన్నీరు వేంకటేశ్వర్లు మరియు కుమారులు మారుతీ, రాఘవేంద్ర లు చేయూత అందించారు. ఈ సేవా కార్యక్రమం లో 250 మంది మంచినీరు, అల్పాహారం అందించటం జరిగింది అని ఛైర్మన్ నారాయణ భట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలోబూర్లె రామ సుబ్బారావు, డి వి రమణబాబు, గోపీ కృష్ణ పాల్గొన్నారు.

## విజయ సాయిరెడ్డిని కలిసిన బాలాజీ



మార్టూరు, మేజర్‌న్యూస్: రాజ్యసభ సభ్యులు బాప ట్ల జిల్లా రీజనల్ కోఆర్డి నేటర్ వేణుంబాక విజయసాయిరెడ్డిని పర్చూరు నియోజకవర్గ వైస్సార్సీపీ నూతన సమన్వయకర్త యడం బాలాజీ సోమవారం మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి బొకే అందించారు. పర్చూరు వైసిపి సమన్వయకర్తగా నియమించడం పట్ల యడం బాలాజీ విజయ్ సాయి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు పర్చూరులో వైసీపీ జెండా ఎగురవేయాలని బాలాజీకి విజయ్ సాయి రెడ్డి సూచనలు చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రీవెన్స్ డే కు 7 అర్జీలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డేకు 7 అర్జీలు వచ్చాయని తహశీల్దార్ కె.రవిబాబు తెలిపారు. సర్వేపై 3, భూ సమస్యలపై 2,మరో రెండు అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులతో విచారణ జరిపి త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

# విలువలతో కూడిన విద్యను అందించడమే మా ధ్యేయం







మార్టూరు, మేజర్‌న్యూస్: విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ విలువలతో కూడిన విద్యను అందించడమే మా ధ్యేయమని రాయల్ స్కూలు సెక్రెటరీ, కరస్పాండెంట్ పేరం రవీంద్రబాబు అన్నారు. సోమవారం స్థానిక రాయల్ హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభను ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర విశ్రాంత ఉద్యోగసంఘం అధ్యక్షులు రావుల బాపయ్య హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించటం ద్వారా ఉన్నతశిఖరాలను చేరుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. సంస్థ సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ పేరం రవీంద్ర బాబు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించటం ద్వారా రాబోయే తరాలకు మార్గదర్శకంగా ఉండవచ్చని అన్నారు. రాబోయే పదవతరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సభకు అతిథులుగా హాజరైన డేవిడ్ పాల్, రాజారావు రాయల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మధుబాబు మాట్లాడుతూ వరుసగా పదవతరగతి పరీక్షా ఫలితా లలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించటంతో పాటు ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నతశిఖరాలను చేరుకున్నారని, అది సంస్థకు ఎంతో గర్వకారణం అని అన్నారు. సంస్థ ప్రధానోపాధ్యాయు లు బాలసుబ్రమణ్యం రాయల్ స్కూల్ విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఉపా ధ్యాయనీ, ఉపా ధ్యాయులు వారి అమూల్యమైన సందే శాలను, ఆశీస్సులను విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమానికి ఎంతో విశేషంగా విద్యార్థుల తల్లితం డ్రులు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు హాజరయ్యారు. అనంతరం విద్యా ర్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

# చెవిరెడ్డిని కలసిన వైసిపి నాయకులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జిగా నియమితులైన సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే చేవిరెడ్డి భాస్కర్ రెడ్డిని మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ నాయకులు సోమవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు అకుంఠిత దీక్షతో కృషి చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఇంచార్జిగా నియమితులైన భాస్కర్ రెడ్డిని కలసి అభినందనలు తెలిపిన వారిలో వైసిపి రాష్ట్ర సెక్రెటరీ, ఏఎంసి చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్, మాజీ ఏఎంసి ఛైర్మెన్ గుంటక సుబ్బారెడ్డి, బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్, ఏఎంసి డైరెక్టర్ డాక్టర్ సయ్యద్ మక్బూల్ బాషా, మున్సిపల్ కౌన్సిలర్ బస్సెట్టి నాగేశ్వరరావు, వైసిపి నాయకులు గుంటక చెన్నారెడ్డిలు వున్నారు.

# శాంతి భద్రతలు కాపాడటం అందరి బాధ్యత



కొమరోలు, మేజర్‌న్యూస్: శాంతి భద్రతలు కాపాడటం అందరి బాధ్యత అని మార్కాపురం డీఎస్పీ బాలసుందర్రావు సోమవారం కొమరోలు పోలీస్ స్టేషన్లో సందర్శించిన సందర్భంగా విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలు కట్టడి చేయాలన్న, రోడ్డు ప్రమా దాలు నివారించాలన్న శాంతియుత వాతావరణంలో మనమ ంతా కలిసి తిరగాలన్న ఎవరికి వారు శాంతిభద్రతలను కాపాడటంలో భాగస్వాములుగా ఉండాలన్నారు. మద్యం బెల్ట్ షాపులు నిర్వహించటం నాటు సారా అమ్మటం ఇలాంటి వారిపై ప్రత్యేక దృష్టి ఉంటుందని వాటిని కూడా మానుకొని పోలీసులకు సహకరించాలని ఆయన తెలియజేశారు. డివిజన్ పరిధిలో ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారించి అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అలాగే ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో నోటీసు బోర్డులు ఉండేలా చర్యలు తీసుకొని ప్రమాదాలకు తావు లేకుండా చూస్తామని అయితే మద్యం సేవించి అలాగే రాష్ట్ర డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలకు కారణం అవుతున్న వారిని చైతన్యవంతుడిని చేసి వారిని ఆ విధంగా డ్రైవింగ్ చేయకుండా ఉండేలా నివారించాలని అందులో అందరూ భాగస్వాములై శాంతి భద్రతలను మార్కాపురం డివిజన్లో కాపాడ టంలో, ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహిం చుకోవడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే మం డలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు సంబ ంధించిన సమాచారం తెలిసినట్లయితే సంబంధిత సమాచా రాన్ని పోలీసులకు అందజేయాలని అటువంటి వారి పేర్లు బయటికి రాకుండా గోప్యంగా ఉంచుతామని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎటువంటి వెనుకాడే అవకాశం లేదని కూడా హెచ్చరించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక సీఐ ప్రసాద్, ఎస్సై కెవి కోటేశ్వరరావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ సారధి జగనన్న : బూచేపల్లి

- రాష్ట్ర అభివృద్ధి వైకాపాతోనే సాధ్యం
- యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- ఎన్నికల ప్రచారంలో బూచేపల్లి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేసిన నాయకుడు జగనన్న అని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన సంక్షేమ సారథి జగనన్న దర్శి మాజీ ఎమెల్యే, వైకాపా నియోజకవర్గం ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 19వవార్డులో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల, ముస్లిం మైనార్టీల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన, చేస్తున్న మహోన్నత నాయకులు జగన్ అని అన్నారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి వైకాపాతోనే సాధ్యం అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారాని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయంలో రెండు లక్షలు పైగా ఉద్యోగాలు ఇవ్వటం జరిగింది అన్నారు. మెగా డి.ఎస్.సిని విడుదల చేయడం జరిగింది అన్నారు. చంద్రబాబు హయాంలో అభివృద్ధి శూన్యం అన్నారు. గ్రాఫిక్స్‌తో ప్రజలను మోసం చేశారని అన్నారు. బూచేపల్లికి కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.

## పది ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: విద్యా సంవత్సరానికి సంబంధించి 10వ తరగతి పరీక్షా ఫలితాలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సమగ్ర శిక్ష జిసిడిఓ ప్రమోద తెలిపారు. తాళ్లూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో మాట్లాడుతూ మార్చి నెలలో జరిగే ఇంటర్మీడియట్ పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలని విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఆదేశించారు. ఫలితాలలో నూరు శాతం ఉత్తీర్ణులయ్యే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తర్ఫీదు చేయాలన్నారు. పాఠశాల పరిసరాలను వంటగది విద్యార్థుల మెనూ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ సుజిత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి-కిషోర్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ఆక్రమ ణలకు గురవుతుందం టూ సోమవారం తహసిల్దార్ కార్యాల యంలో జరిగిన స్పందన కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మంచాల విజయ్ కిషోర్ బాబు తహసిల్దార్ బ్రహ్మయ్య కు వినతిపత్రం అందజేశారు. పాఠశాల క్రీడాస్థలం కు పక్కన ఉన్న మసీదు ప్రహరీలను పగలగొట్టి పాఠశాల స్థలంలో కొంతమంది అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని వాటిని తొలగించాలని ఫిర్యాదు అందజేశారు.